# విషయ సూచిక


| | | |
|---|---|---|
| - తహశీల్దార్ల జాబ్ చాట్ | .... | 2 |
| - ప్రభుత్వ భూముల మంజూరు చేయు విధానము | .... | 4 |
| - జమాబందీ | .... | 5 |
| - భూమి సర్వే విధానము | .... | 6 |
| - రెవెన్యూ రికవరీ చట్టం - 1864 | .... | 7 |
| - అసైన్డ్ భూముల బదలాయింపు (నిషేధ) చట్టం | .... | 8 |
| - భూఆక్రమణ చట్టం - 1905 మరియు ప్రకటనల నమూనాల | .... | 10 |
| - భూకబ్జా (నిషేధ) చట్టం - 1982 | .... | 11 |
| - రైట్స్ ఇన్ లాండ్ మరియు పట్టాదారు పాసు బుక్స్ చట్టం - 1971 | .... | 12 |
| - రిజిస్టర్‌కాని సాదా క్రయ దస్తావేజుల క్రమబద్ధీకరణ | .... | 13 |
| - భూసంస్కరణలు చట్టం - 1973 | .... | 14 |
| - ఇనాముల రద్దు చట్టం - 1955 (తెలంగాణ ప్రాంతం) | .... | 16 |
| - కౌల్దారీ చట్టం - 1950 (తెలంగాణ ప్రాంతం) | .... | 17 |
| - ఆక్యుపెంట్స్ ఆఫ్ హెూమ్ స్టెడ్సు - కన్ఫర్మెండ్ ఆఫ్ ఓనర్‌షిప్ యాక్ట్ - 1976 | .... | 18 |
| - రెవెన్యూ సమన్స్ ఆక్టు | .... | 20 |
| - నీటి పన్నుల చట్టం - 1988 | .... | 20 |
| - నీరు, భూమి మరియు చెట్ల చట్టం - 2002 | .... | 22 |
| - సమాచార హక్కు చట్టం - 2005 | .... | 25 |
| - మెజిస్టీరియల్ విధులు - మెజిస్ట్రేటుల అధికారాలు - సెక్షన్లు - నిర్వహించాల్సిన రిజిస్టర్లు | .... | 27 |
| - ఉద్యోగ ప్రవర్తనా నియమావళి | .... | 29 |
| - భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు 3 ఎకరాల భూమి కొనుగోలు పథకం | .... | 30 |
| - మరణ వాంగ్మూలము | .... | 32 |
| - శవపరీక్ష (పంచనామా) నమూనా | .... | 33 |
| - ఎన్నికల సంబంధ విధులు | .... | 34 |
| - సమీకృత గ్రామ లెక్కలు | .... | 35 |
| - గ్రామ రెవెన్యూ అధికారులు అడంగల్/పహనీ వ్రాసేటపుడు గుర్తుంచుకోవాల్సిన ముఖ్యాంశాలు | .... | 41 |
| - రెవెన్యూ పదాలు - అర్థాలు | .... | 43 |
| - తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మరియు డిప్యూటీ కలెక్టర్ల జాబితా | | |
| - తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న తహశీల్దార్ల జాబితా | | |
| - రాష్ట్రంలోని అన్ని తహశీల్దార్ల ఆఫీస్ ఫోన్ నెంబర్లు | | |


ఈ డైరీలో కొన్ని రెవెన్యూ, ఇతర చట్టాల పరిచయం చేయడం జరిగింది. ఇది కేవలం మార్గదర్శకానికవసరమైన ప్రాథమిక సమాచారం మాత్రమే. ఏ చట్టం పరిధిలో పనిచేయాల్సి వచ్చినా దయచేసి ప్రభుత్వం వెలువరించిన తాజా చట్టాలు, నిబంధనల అసలు ప్రతులతో సరి చూసుకోగలరని మనవి, మరియు ఈ చట్టాలన్ని మా వెబ్‌సైట్ www.telanganatahsildars.org నందు చూడగలరు.

*- తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టి.జి.టి.ఎ.)*

# తహశీల్దార్స్ జాబ్ చాట్

G.O. Ms. No.3 Rev (Services - III) dept Date : 05.01.1990)

1. రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్లు, గ్రామ పరిపాలనాధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, మండల స్థాయి సబార్డినెట్ స్టాఫ్ పై సాధారణ నియంత్రణ, పర్యవేక్షణ
2. రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్లు, స్పెషల్ రెవిన్యూ ఇన్స్‌ఫెక్టర్లు టూరు డైరీ సమీక్ష
3. తమ పరిధిలోనికి వచ్చే అంశములపై విచారణలు.
4. ఫ్రోటోకాల్ డ్యూటీలు.
5. కుల, ఆదాయ తదితర ధృవపత్రాల జారీ.
6. మండల స్థాయి అకౌంట్స్ నిర్వహణ.
7. ప్రభుత్వము ఎప్పటికప్పుడు జారీ చేసే రూల్సు. మాన్యూవల్స్, ప్రోవిజన్స్‌ను మండల స్థాయిలో అమలు పరుచుట.
8. ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ విధులు, శాంతి భద్రతలు, పోలీసు అధికారుల కోరిక మేరకు శపంచనామా నిర్వహించడం.
9. అత్యవసర పరిస్థితులలో రైల్వేలైన్స్ కాపాడుటకు చర్యలు తీసుకొనుట.
10. వెట్టి కార్మికుల విముక్తి చట్టం అమలు చేయుట.
11. నీటి వనరులు, నీటి పరివాహక ప్రాంతాల పర్యవేక్షణ, నీటి పారకపు వివాదాల పరిష్కారము.
12. నీటి వనరులు నుండి వ్యవసాయము, పరిశ్రమలకు కేటాయింపులపై అనుమంతిచుట.
13. నీటి తీరువాపై లేవి, ఫెనాల్టీలు అమలు చేయుట.
14. నీటి తీరువా విధింపు ఉత్తర్వులు జారీ చేయుట.
15. నీటి వనరుల రక్షణకై పర్యవేక్షణ, నీటి తీరువా పెనాల్టీ విధింపుపై పర్యవేక్షణ జరుపుట.
16. గ్రామ రెవెన్యూ  సహాయకుల నియామకము.
17. గ్రామ రెవెన్యూ సహాయకులపై క్రమశిక్షణ ఉత్తర్వులు జారీ చేయుట.
18. ప్రభుత్వ చెట్లు, పరంపోగు తదితర ప్రభుత్వ స్థలాలలో ఉన్నవి, అన్యాక్రాంతమైన వృక్షాలపై పర్యవేక్షణ.
19. క్వారీలు, అక్రమ క్వారీలపై పర్యవేక్షణ.
20. సబ్ – డివిజన్ మంజూరు (ఆంధ్ర ప్రాంతము).
21. ఉప్పు భూములు లీజు, మరియు ఉప్పు లీజు రొక్కము వసూలు చేయుట.
22. ఉప్పు భూములు లీజు, మరియు, ఉప్పు లీజు రొక్కము వసూలు చేయుట.
22. అజమాయిషి
23. సర్వే హద్దులు పర్వవేక్షణ.
24. గ్రామ చావిడీలు, అసైన్డు కేసులు / అలినేషన్ కేసులు / లీజు కేసులు / అక్రమణ కేసులు / వేస్టుల్యాండ్స్ (అసైన్డ్ / అన్ అసైన్డు) నీటి తీరువా కేసులు విచారణ జరపడం.
25. 'బి' మెమోరాండం కేసులపై ఉత్తర్వులు జారీ చేయుట.
26. రిజిస్ట్రేషన్ ప్రకారం మార్పిడి ఉత్తర్వులు జారీ చేయుట.
27. ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ ఆక్టు ప్రకారం ఆక్రమణలు తొలగించుట.
28. వ్యవసాయ భూమి / ఇండ్ల స్థలాలు పట్టా మంజూరి చేయుట.

29. హోమ్‌స్టెడ్ ఆక్ట్ ప్రకారం ఇండ్ల ధృవీకరణలు జారీ చేయుట.

30. చెట్ల పట్టాలు జారీ చేయుట.

31. గ్రామస్థాయి నగదు / ఇతర ముఖ్యమైన లెక్కలు పరిశీలన.

32. కిస్తూ కేంద్రాలు నిర్ణయించుట / వసూలు కేంద్రాల ఏర్పాటు, విధులు కేటాయించుట.

33. రెవెన్యూ వసూళ్లు, వ్యవసాయేతర శిస్తూ, లోన్స్, ప్రభుత్వానికి బకాయి ఉన్న వివిధ రకాల వసూళ్లు చేయుట.

34. రెవెన్యూ రికవరీ ఆక్టు ప్రకారం ప్రభుత్వానికి బాకీ పడిన వివిధ శాఖల బకాయిలు వసూలు చేయుట.

35. గ్రామ పరిపాలనాధికారులు / రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు జమాబంది కొరకు సిద్ధం చేసిన గ్రామ లెక్కల పరిశీలన ఆమోదము తెల్పుట.

36. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ప్రాంతాల పరిశీలన, పునరావాస ఏర్పాట్లు బాధిత కుటుంబాలకు నగదు పంపిణీ తదితర చర్యలు గైకొనుట.

37. అడ్వర్స్ సీజనల్ కండీషన్స్ – రెమిషన్‌కు సంబంధించిన భూముల పరిశీలన.

38. వృద్ధాప్య ఫించన్లు / వితంతు ఫించన్లు / వ్యవసాయ కూలీ ఫించన్లు / వికలాంగుల ఫించన్లకు సంబంధించి చర్యలు గైకొనుట. (ప్రస్తుతము ఇట్టి విధులు యం.పి.డి.ఓ.లకు అప్పగించబడినవి).

39. వృద్ధాప్య ఫించన్లు / వితంతు ఫించన్లు / వ్యవసాయ కూలీ ఫించన్లు / వికలాంగుల ఫించన్లు పరిశీలన జరుపుట.

40. భూ – సేకరణ కేసులకు సంబంధించిన సాధారణ విధులు.

41. టెనెన్సీ కేసులలో ఉత్తర్వులు జారీ చేయుట.

42. సాధారణ ఎన్నికలకు నియోజకవర్గమునకు సంబంధించి సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా / ఓటర్ల జాబితా తయారీలో సహాయ ఎలక్ట్రోరల్ రిజిష్టరింగ్ అధికారిగా విధుల నిర్వహణ.

43. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు చర్యలు గైకొనుట.

44. ప్రజా ఆరోగ్యకర చర్యలు కలరా తదితర అంటు వ్యాధులు సోకకుండా అవసరమైన చర్యలు గైకొనుటకు నివేదికను సమర్పించుట, పశువులు రోగాల నివారణకు చర్యలు.

45. గ్రామస్థాయి జనన / మరణాల నమోదులు పరిశీలించుట.

46. చౌకధరల దుకాణాలు, రైసుమిల్లుల పర్యవేక్షణ.

47. పౌరసరఫరాల శాఖ ప్రజా పంపిణీ వ్యవస్థ విధులు, రేషను కార్డుల జారీ.

48. ఎక్సుప్లోజివ్ ఆక్టు, ఆయుధముల చట్టం క్రింద జారీ చేసిన లైసెన్సుల పరిశీలన.

49. డెబిట్ రిటీఫ్ ఆక్టు క్రింద దరఖాస్తుల పరిష్కారము.

50. ప్రాహిబిషన్ ఆఫ్ అలయనేషన్ ఆక్టు క్రింద దరఖాస్తుల పరిష్కారము.

51. బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్ (బిఎస్ఓ) క్రారం విధుల నిర్వహణ.

52. వ్యవసాయ గణన / పశుగణన పనుల నిర్వహణ.

53. Where ever a Tahsildar is tramsferred the list of Govt. lands and details or encroachments there on in the prescribed proforma shall be handed over by the Tahsildar to his successor. (G.O.Ms.No. 648 Rev (Ser - IIO Dept. Dt. 05-08-1996)

54. To attend to such other duties as may be assigned by the collector from time to time. (G.O.Ms.No. 417 Dt. 17-05-1997 Rev (Ser - II) Dt. 17-05-1997 Rev (Ser - II) Dept.

# ప్రభుత్వ భూములు మంజూరు చేయు విధానము

## (Assignment of Government Lands)

* ఆంధ్రా ప్రాంతంలో బి.ఎస్.ఓ – 21 కూడా) మరియు జి.ఓ. సంఖ్య 1407 రెవెన్యూ తేది : 25.07.1958 మరియు జి.ఓ 1725 తేది : 26.08.1959 మొదలు ప్రాతిపదికగా తీసుకొని భూ కేటాయింపులు జరిగాయి.

* ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ఏరియా) లాండు రెవెన్యూ చట్టం 1317 ఫస్లీలోని సెక్షన్లు 53–ఎ, 54, 54–ఎ, 58–బి మరియు జి.ఓ. ఎం.ఎస్. నెం. 1406 రెవెన్యూ తేది : 25.07.1958 తదుపరి జి.ఓ.నెం. 1724 రెవెన్యూ తేది 26.08.1959 ప్రకారం కేటాయింపులు జరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో మరికొన్ని ఉత్తర్వులు వెలువడినాయి.

* ప్రత్యేక ప్రజా ప్రయోజనం కోసం అవసరం అవుతుందని భావించిన భూములను రిజర్వ్ భూములుగా గుర్తించి అట్టి భూములను పి.ఓ.బి.లో నమోదు చేయాలి.

* అర్హుడైన ఒక వ్యక్తికి గతంలో అతనికి ఉన్న భూమితో కలిపి 2–50 ఎకరాల వరకు తరి, ఎకరాలు 5 వరకు ఖుష్కి మంజూరు చేయవచ్చు. షెడ్యూలు ప్రాంతంలో ఒక గిరిజనుడికి ఎకరాలు 5 వరకు తరి, ఎకరాలు 10 వరకు మెట్ట అసైన్ చేయవచ్చు.

* అసైన్ మెంట్ ప్రధానాంశాలు : దరఖాస్తుదారు వివరాలతో ఎ–1 నోటీసు ప్రకటించడం, 15 రోజుల గడువు ఇవ్వడం, సబ్ డివిజన్ తయారీ, భూతనిఖీ నివేదిక, ఫారం–సి నోటీసు, తరం స్టేట్‌మెంట్లు, గ్రామ పంచాయితీ ఆధీనంలో ప్రభుత్వ భూమి అయినచో విత్‌డ్రా నోటిఫికేషన్లు మొదలైన వివరాలతో తహశీల్దార్ ఆర్డీవోకు వివరాలు అందజేసి, అనుమతి మేరకు, అసైన్ మెంట్ కమిటీల సహాయంతో పట్టా మంజూరి.

* మంజూరి చేసిన భూమిని ఏ విధంగానైనా అన్యాక్రాంతం చేసినచో, భూమి (బదిలీ నిషేధ చట్టము ) 9/1977 ప్రకారం తిరిగి ప్రభుత్వ పరం చేసుకొనవచ్చును.

* అప్పీలు : బి.ఎస్.ఓ –15లోని పేరా (15) ప్రకారం, ఉత్తర్వులు అందిన (30) రోజులలో ఆర్డీవో గారి వద్ద అప్పీలు సౌకర్యం, ఆర్డీవో గారి ఉత్తర్వులపై (30) రోజులలో కలెక్టర్ గారి వద్ద అప్పీలు అవకాశం, కలెక్టర్‌వారి ఉత్తర్వులపై (40) రోజులలో సి.సి.ఎల్.ఎ గారికి అప్పీలు చేసుకోవచ్చు.

* బి.ఎస్.ఓ – 21 ప్రకారం ఆధీనంలో గల గ్రామ కంఠం పోరంబోకు భూమిలో నివేశస్థలంలో అర్హులైన వారికి 0.05 సెంట్ల వరకు తహశీల్దార్ మంజూరి అధికారం కలదు.

* సాధారణంగా భూమి సేకరణ చట్టం ప్రకారం రైత్వారీ భూమిని సేకరించిన పక్షంలో 0.03 సెంట్ల వరకు నివేశస్థలం పట్టా మంజూరి చేయబడుతుంది.

* గ్రామ కంఠం కాకుండా ఇతర పోరంబోకులో ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సి వస్తే, భూ వినియోగ మార్పిడి మరియు పోరంబోకు మార్పిడికి బి.ఎస్.ఓ–15–2(3) ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతిని పొందాల్సి వుంటుంది.

* గ్రామాల్లో చెల్లా చెదురుగా ఉన్న ఇళ్ల స్థలాల విషయంలో 'స్థానుభవ ధృవీకరణ' (పొజిషన్ సర్టిఫికెట్) జారీ చేయు పద్ధతులు జి.ఓ. సంఖ్య 546 రెవెన్యూ తేది : 30–06–1997లో కలవు.

# జమాబందీ

* జమాబందీ నిర్వహణ విధానం బి.ఎస్.ఓ – 12లో వివరింపబడినది.

* జమాబందీ అనగా ఒక ఫస్లీ సం॥రంలో గ్రామానికి సంబంధించిన తద్వారా మండలానికి సంబంధించిన శిస్తు సంబంధ విషయాలు మరియు పరిపాలనా పరమైన గణాంకాలను క్షుణ్ణంగా తయారు చేయడం.

* జమాబందీలోని ప్రధానాంశాలు : పంటల స్థితిగతులు, నీటిపారుదల కమ్మీ, రెమిషన్ మంజూరు, నీటివనరులు, శిస్తు, చార్జీలు, ప్రభుత్వ భూముల స్థితిగతులు, అన్యాక్రాంత వివరాలు, యాజమాన్య బదిలీలు, శిస్తు వసూలు, జమ మరియు రైతాంగం దాఖలు చేసే ఆర్జీల పరిష్కారం.

* ఫస్లీ సం॥రం ముగిసేలోగా అన్ని గ్రామాల జమాబంది ముగించాలి. గ్రామాల సెటిల్డ్ డిమాండ్ వివరములు జూలై 15లోగా జిల్లా కలెక్టర్ గారికి పంపాలి. జిల్లా కలెక్టర్ జూలై 31లోపు జిల్లా సెటిల్డ్ డిమాండ్ తయారు చేసి, ప్రభుత్వానికి పంపాలి.

* గ్రామ లెక్కల తయారీ ముఖ్యాంశము. గ్రామ లెక్కలతోపాటు 4ఎ, 4బి, 4సి మరియు 4 డిమాండు లెక్కల ప్రకారం మండల లెక్కలు 11 మరియు 12 ఖాయపర్చాలి.

* జమాబందీ చెక్‌మెమోలో (45) విషయములు కలవు. ఇవి నాలుగు భాగాలలో ఉంటాయి. మొదటిభాగంలో గ్రామ భౌగోళిక వివరాలు, రెండవభాగంలో గ్రామ లెక్కల నిర్వహణ, మూడవ భాగం గ్రామ రెవెన్యూ అధికారికి సంబంధించిన వివరాలు, నాలుగవ భాగంలో శిస్తు, డి.సి.బి, గ్రామ చావడి, మిగులు భూముల వివరాలు వుంటాయి.

* జమాబందీకి హాజరైన రైతాంగం ఇచ్చిన అర్జీల పరిష్కారం.

* క్షేత్ర పరిశీలన, సర్వే నిర్వహణ విషయాలపై అందిన అర్జీలను జమాబంది అధికారి (నిజం జమాబంది) సంతృప్తికరంగా పరిష్కరించాలి.

* రెవెన్యూ శాఖలోని ప్రస్తుత చాలా సమస్యలకు కారణం జమాబంది సరిగా జరగకపోవడం, సరియైన జమాబంది – సరియైన రెవెన్యూ పాలనకు పునాది.

# భూమి సర్వే విధానము

* భూముల మౌళిక సర్వే మరియు రికార్డుల నిర్వహణ చట్టబద్ద ప్రాతిపదిక ఆంధ్రప్రదేశ్ సర్వే సరిహద్దుల చట్టం 1923 ద్వారా వీలు కలిగింది.
* 1958 ఆంధ్రప్రదేశ్ సర్వే సరిహద్దుల (విస్తరణ, సవరణ) చట్టం ద్వారా తెలంగాణ ప్రాంతానికి విస్తరించారు.
* భూ సర్వేలో ప్రధానాంశాలు : భూమి స్వభావం, ఉపయోగించే విధానాన్ని బట్టి, విభాగాలుగా చేయడం, వాటికి సర్వే నంబర్లు ఇవ్వడం, వాటి విస్తీర్ణాన్ని, హద్దులను నిర్ణయించడం, వాటి పటాలను తయారు చేయడం.
* భూమి సర్వే (2) రకాలుగా వుంటుంది : ఒకటి టోపోగ్రిఫికల్ సర్వే, అనగా భూమి నైసర్గిక చిత్రాన్ని, సహజ వనరులను, రైలు, రోడ్లు, నదులు, కొండలు అన్నింటితో కూడిన సంపూర్ణ సర్వే. ఇది సాధారణంగా సర్వే ఆఫ్ ఇండియా నిర్వహిస్తుంది.
* రెండవది కెడస్ట్రిల్ సర్వే అంటే వ్యక్తిగత కమతాలు, హద్దులు వైగారాలు. దీనిని సర్వే సెటిల్‌మెంట్ శాఖ నిర్వహిస్తుంది.

సర్వేకు సంబంధించిన యితర ముఖ్యమైన వివరాలు ఈ క్రింద తెలుపడమైనది.

## ఎ. సర్వే సంబంచిన కొలతల వివరాలు

| | | | |
|---|---|---|---|
| 1. | ఒక గొలుసు | - | 100 లింకులు |
| 2. | ఒక లింకు | - | 7.92 అంగేళములు |
| 3. | ఒక గొలుసు | - | 20.12 మీటర్లు లేక 22 గజములు లేక 66 అడుగులు |
| 4. | ఒక ఎకరము | - | 100 చదరపు గొలుసులు |
| 5. | ఒక ఎకరము | - | 4047 చదరపు మీటర్లు లేక 4840 చదరపు గజములు |
| 6. | ఒక హెక్టారు | - | 2.471 ఎకరములు |

## ఆంధ్రప్రాంతము

| | | | |
|---|---|---|---|
| 7. | ఒక ఎకరము | - | 100 సెంట్లు లేక 4840 చదరపు గజములు |
| 8. | ఒక సెంటు | - | 48 చదరపు గజములు |

**తెలంగాణా ప్రాంతము :**

| | | | |
|---|---|---|---|
| 9. | ఒక ఎరకము | - | 40 గంటలు |
| 10. | ఒక గుంట | - | 121 చదరపు గజములు |

**రాయలసీమ ప్రాంతము :**

| | | | |
|---|---|---|---|
| 11. | ఒక అంకణము | - | 10+10-100 చదరపు అడుగులు |
| 12. | ఒక ఎకరము | - | 435-60 అంకరణములు లేక 43<br>4840 చదరపు గజములు |

# రెవెన్యూ రికవరీ చట్టం - 1864

*** ముఖ్యోద్దేశ్యము** :

రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన పన్నులు, ప్రభుత్వ గ్యారంటీతో బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్‌లు ఇచ్చిన అప్పులు ప్రభుత్వానికి లేదా ఆయా సంస్థలకు సకాలంలో సక్రమంగా చెల్లించని సందర్భములలో బకాయి పడిన మొత్తములను ఈ చట్ట ప్రకారము వసూలు చేయవలసి యుండును.

*** వసూలు చేయగలిగిన అధికారులు సెక్షను 5 ప్రకారం :**

ప్రభుత్వానికి బకాయిపడ్డ భూమి శిస్తు, నీటి తీరువా లేదా శిస్తులాగానే వసూలు చేయదగిన బకాయిలను వసూలు చేసే అధికారం జిల్లా కలెక్టరుకు లేదా ఆయన అనుమతి పొందిన అధికారులకు ఉంటుంది.

*** బకాయి సొమ్ము వసూలు విధానము**

రెవెన్యూ రికవరీ చట్ట ప్రకారం ఏ భూమిపై పన్ను బకాయి వుందో ఆ భూమి అందుపైగల కట్టడములు బకాయికి హామీగా ఉంటాయి. (సెక్షన్ -2) భూస్వామి తాను చెల్లించవలసిన పన్నుకిస్తీ సమయంలో విధిగా చెల్లించాలి. (సెక్షన్-3) కిస్తీ సమయంలో చెల్లించనట్టి సొమ్ము ల్యాండు రెవెన్యూ బకాయిగా పరిగణింపబడుతుంది. (సెక్షన్-4) బకాయిదారుకు, ఫారం - 1 డిమాండు నోటీసులో బకాయి సొమ్ము బకాయి పడిన తేదీ తెలియజేస్తూ డిమాండు నోటీసు జారీ చేయాలి (సెక్షన్ -8).

*** జప్తు :**

డిమాండు నోటీసుకు బకాయిదారు స్పందించకపోతే, బకాయి, అందుపై జప్తు ఖర్చులు, బేటా, మొత్తము రాబట్టుటకు అవసరమైనంత చరాస్తిని (జూతివితిబిజి శిలి శినీలి బిజీజీలిబిజీరా) లేదా స్థిరాస్తిని మాత్రమే (సెక్షన్ - 14) జప్తు చేయాలి. స్థిరాస్థులున్నను, చరాస్థులు జప్తు చేయుటకే మొగ్గు చూపాలి.

*** చరస్తి జప్తు, వేలం విధానము :**

సెక్షన్ 8 : ప్రకారము జారీ చేసిన ఫారం 1 నందలి నోటీసులో తెలిపిన వడ్డీతో బకాయి, బేటా చెల్లించుటకు స్పందించకపోతే బకాయిదారు చరాస్తిని సెక్షన్ 9 ప్రకారము జప్తు చేసి ఫారం 2లో నోటీసులో జప్తు చేయడబడిన చరాస్తి వివరాల, అంచనా విలువ తెలియపరుస్తూ బకాయిదారుపై ఒక ప్రతి అమలు జరపాలి. జప్తు అస్తిని జప్తు చేయు అధికారి స్వాధీన పరుచుకోవాలి. ఆ విధంగా చరాస్తి జప్తు చేసినా బకాయి, జప్తు ఖర్చులు చెల్లించి జప్తు ఆస్తి విడుదల పొందుటకు బకాయిదారు స్పందించకపోతే అమలు జరిపిన డిమాండ్ నోటీసు (ఫామ్ - 1) మరియు జప్తు నోటీసు (ఫామ్ - 2) జతచేసి తహశీల్దారు గారికి పంపించాలి. తహశీల్దారు సెక్షన్ 22 ప్రకారం ఫామ్ - 3 వేలం నోటీసులో జప్తు చేయబడిన చరాస్తి వివరములు, వేలం వేయుటకు నియమించిన అధికారి, వేలం వేయు స్థలము, తేదీ సమయము నిర్ణయిస్తూ నోటీసు జారీ చేస్తారు. నోటీసు ప్రచురించిన 15 రోజుల తరువాత మాత్రమే వేలం నిర్వహించాలి. కాబట్టి వేలం నోటీసులో తేదీ, సమయం నిర్ణయించుటలో తహశీల్దారు జాగ్రత్త వహించాలి. వేలం నోటీసు ప్రతులు బకాయిదారుపై అమలు జరిపి, గ్రామ పంచాయితీ నోటీసు బోర్డులో ప్రకటించాలి. అందరి వివరములు దండోరామూలముగా గ్రామస్తులకు తెలియజేయాలి. సెక్షన్ 10 ప్రకారం వేలం తేదీకి ముందు రోజు సాయంత్రం 5 గం॥లలోగా బకాయిదారు

బకాయి, జప్తు ఖర్చులు పూర్తిగా చెల్లిస్తే, జప్తు ఆస్తిని విడుదల చేయాలి. కానిచో వేలం తేదీన, వేలం అధికారం జప్తు వేలం వేసి హెచ్చు పాటదారు నుండి వేలం సొమ్ము వసూలు చేసి, జప్తు ఆస్తిని హెచ్చు పాటదారుకు అప్పగించాలి. వడ్డీతో బకాయి, జప్తు ఖర్చులు రికవరీ చేసుకోగా, మిగిలిన సొమ్ము బకాయిదారుకు చెల్లించి రశీదు పొందాలి. (సెక్షన్-23) ఏ కారణము చేతనైనా హెచ్చు పాటదారు పాట సొమ్ము పూర్తిగా నిర్ణీత గడువులోగా చెల్లించనిచో, జప్తు ఆస్తి అప్పగించకుండా, తిరిగి పాట పెట్టినచో సంభవించు నష్టమునకు ముందు హెచ్చు పాటదారు, నష్టపోయిన సొమ్ము చెల్లించుటకు బాధ్యుడగును. (సెక్షన్ 24)

# ఎసైన్డు భూములు బదలాయింపు (నిషేధ) చట్టం 9/1977 మరియు (సవరణ) చట్టం 2007

* **ముఖ్య ఉద్దేశ్యము :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజలకు మంజూరు చేసిన ప్రభుత్వ భూములు బదలాయింపును (అన్యాక్రాంతాన్ని) ఈ చట్టం నిషేధిస్తుంది. ఈ చట్టం 21.1.1977 నుండి అమలులోకి వచ్చినది. ఈ చట్టం అంతకు ముందు జరిగిన బదలాయింపులకు కూడా వర్తించును. ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తిస్తుంది.

* **సెక్షన్ 2 :** ఎసైన్‌మెంటు భూమి అంటే ఇతరులకు అన్యాంక్రాంతం చేసే హక్కు లేకుండా ప్రభుత్వ నిబంధనలు అనుసరించి భూమిలేని పేదవారికి మంజూరు చేసిన ప్రభుత్వ భూములు, చట్టం ద్వారా స్వాధీనం చేసుకొని భూమిలేని పేదవారికి ఇచ్చిన సీలింగు మిగులు భూములని అర్థం. మంజూరు చేసిన భూములు, లబ్దిదారు సాగు చేసుకొని వంశపారంపర్యముగా అనుభవించవలసినదేగాని, అన్యాంక్రాంతము చేయరాదు.

* **తనఖా పెట్టడం** కూడా బదలాయింపు నిర్వచనం కిందికి వస్తున్నపటికీ 1964 కో-ఆపరేటివ్స్ చట్టం కింద రిజిష్టరైన కో-ఆపరేటివ్ సొసైటీలలోనూ, కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల గుర్తింపు పొందిన జాతీయ, వాటి అనుబంధ బ్యాంకులకు తనఖా పెట్టుకోవడం ఈ నిర్వచనం (బదలాయింపు) కిందకు రాదు.

* **బదలాయింపు** అంటే అమ్మటం, కానుక, మార్పిడి, స్వాధీనం, అస్వాధీన తనఖాలు, కౌలు, లేదా ఎసైన్‌మెంటు భూములకు అసంబంధించిన ఏ వ్యవహారమైన బదలాయింపు నిర్వచనం కిందికి వస్తుంది.

* **సెక్షన్ : 3** చట్టం రావడానికి ముందుగానీ తరువాత గానీ ప్రభుత్వం ద్వారా వ్యవసాయానికి లేదా గృహ నివాసానికి మంజూరు చేసిన ఎసైన్‌మెంటు భూమిని బదలాయించడం నిషేధించబడింది. అమలులో వున్న మరేదైనా చట్టం ద్వారా గానీ లేదా రికార్డుల ద్వారా గానీ ఎసైన్‌మెంటు భూమిని బదలాయించకూడదు. చట్ట విరుద్ధంగా అన్యాంక్రాంతం పొందిన వ్యక్తికి ఆ భూమిపై హక్కుగానీ, యజమానిత్వం (శిరిశిజిలి) గానీ వుండవు.

* **సివిల్ కోర్టు** ఆదేశాల ద్వారా, డిక్రీ అమలు ద్వారా లేదా ఇతర అధికార వ్యవస్థల ఆదేశాల ద్వారా గానీ పైన తెలిపిన విధంగా ఎసైన్‌మెంటు భూమిని బదలాయింపు చెయ్యటం చెల్లదు.

* **సెక్షన్ : 4** : చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా బదలాయింపు జరిగిందని జిల్లా కలెక్టరు విశ్వసిస్తే తహశీల్దారు కంటే దిగువ స్థాయి కాని అధికారిని బదలాయింపు ద్వారా భూమి పొందిన వ్యక్తి నుండి ఎసైన్‌మెంటు భూమిని స్వాధీన పరుచుకోమని ఆదేశించాలి.

* **ప్రభుత్వము** నోటీసుపై చేసినటువంటి ప్రాంతములో స్వాధీన పరుచుకున్న ఎసైన్‌మెంట్ భూములను ప్రజా ప్రయోజనములకు ఉపయోగించుతారు. (సవరణ చట్టం 2007). ఇతర ప్రాంతములలో స్వాధీన పరుచుకున్న ఎసైన్‌మెంటు భూములను అసలు లబ్ధిదారునికి తిరిగి యిచ్చే రోజుకి అర్హుడు అయి వుండినట్లు ఉంటే అతనికి ఒక్కసారి మాత్రమే తిరిగి అందచేయాలి. అది సాధ్యం కానిపక్షంలో అమలులో వున్న నిబంధనలను అనుసరించి పేదవారికి ఎసైన్ చేయాలి. ఆ గ్రామంలో అట్టి పేద వారులేని యెడల సదరు భూమిని ప్రజా ప్రయోజనంకు ఉపయోగించాలి (సవరణ చట్టం 2007).

* సెక్షన్ : 5 : (సవరణ) చట్టం, 2007 ప్రకారం అమల్లోకి వచ్చిన నాటికి (29.01.2007), 45 రోజులలో తహశీల్దారు యొక్క పరిధిలో అసైన్ చేయబడిన మొత్తం భూముల మరియు కొత్తగా అసైన్ చేసిన భూముల వివరాలను సంబంధిత రిజిష్టరింగ్ అధికారికి తెలియజేయాలి. ఎసైన్‌మెంటు భూముల బదలాయింపుకు సంబంధించి ఏ వ్యవహారాన్ని రిజిస్ట్రేషన్ శాఖ రిజిష్టర్ చేయకూడదు.

* అయితే కేంద్ర, రాష్ట్ర, సాథనిక ప్రభుత్వాలకు, జాతీయ బ్యాంకులు, కో-ఆపరేటివ్ బ్యాంకులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వము నడిపే, నియంత్రించే ఆర్థిక సంస్థలకు ఎసైన్‌మెంటు భూములను తనఖా పెట్టుకొనే సందర్భాలలో ఈ సెక్షన్ వర్తించదు.

* సెక్షన్ : 7 : చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఎసైన్‌మెంట్ భూమిని అన్యాక్రాంతం పొందితే అట్టి వ్యక్తికి 6 నెలలు జైలు శిక్ష, 2 వేల రూపాయల వరకు జరిమానా విడివిడిగా గానీ, కలిపి గానీ విధించవచ్చు.

* ఏ అధికారి అయినను పై నిబంధనలు పాటించనట్లయితే అట్టి అధికారికి 6 నెలలు జైలు శిక్షగానీ 10,000 /- రూ.ల జరిమానా గానీ లేక రెండు కలిపి విధించవచ్చు.

* సవరణ చట్టం 2007 అమలులోకి వచ్చిన (29.01.2007) 90 రోజులలో తన స్వాధీనములో వున్న అసైన్ చేసిన భూమిని, స్వచ్ఛందముగా సరెండర్ చేసిన యెడల వారిని శిక్షల నుండి మినహాయిస్తారు.

* ఈ చట్టం క్రింద ఇచ్చిన ఆదేశాలను సివిల్ కోర్టులలో ప్రశ్నించే వీలులేదు.

*"బలహీనులైన పేదవారి భూముల పరిరక్షణకు*
*ఒక అద్భుత సాధనం - ఈ చట్టం, రెవెన్యూ విధులలో తలమానికం"*

# భూ ఆక్రమణ చట్టం 1905

* ప్రభుత్వ భూముల ఆక్రమణను నిరోధించుటకు ఆక్రమణదారులపై ఆక్రమణ పన్నుతోపాటు పెనాల్టీ విధించి ఆక్రమణను తొలగించేందుకు చేయబడిన ప్రజోపయోగ చట్టము.

* ఈ చట్టంలోని సెక్షన్ 2 ప్రకారము అన్ని ప్రభుత్వ భూములు, తరం కట్టిన, తరం కట్టని గయాలు (బంజరు) భూములు, ప్రభుత్వ ఆధీనములోగల, ఆధీనములోనికి వచ్చు యావత్తు భూములు అనగా మిగులు భూములు, రెజ్యూమ్డు భూములు, ఇస్తిఫా భూములు వేలం ద్వారా ప్రభుత్వ పరమైన భూములు, భూ సేకరణ చట్ట ప్రకారము సేకరించిన భూములు, భూసేకరణ చట్టం ప్రకారము సేకరించిన భూములు ఈ చట్ట పరిధిలోనికి వస్తాయి.

* "భూ ఆక్రమణ" అనగా ప్రభుత్వ భూమిని అనుమతి లేకుండా అనుభవించడం. ఆ విధంగా భూ ఆక్రమణ చేసిన వ్యక్తి సెక్షన్ 3 (1) ప్రకారము శిస్తు నిర్ధారణ కాబడిని భూమికి అయినచో అట్టి శిస్తు (టి.ఎ) శిస్తు నిర్ధారణ కానట్లైతే సెక్షన్ 3(11) ప్రకారం సమీపములో గల అదే తరహా భూమికి నిర్ణయించిన శిస్తు రేటు (హెచ్.డి.ఆర్) ప్రకారంగాని శిస్తు విధించి వసూలు చేయాలి. ఆక్షేపణకరమై ఆక్రమణ అయినచో సెక్షన్ 5(1) ప్రకారం తరం శిస్తు ఉన్నచో రూ. 5/-లు మించకుండా లేదా 10 రెట్ల తరం శిస్తు మించకుండా పెనాల్టీ విధించవచ్చును. తరం శిస్తు లెనిచో సెక్షన్ 5(2) ప్రకారం రూ. 10 /- లు మించకుండా లేదా 20 రెట్ల ఎ.డి.ఆర్ లేదా హెచ్.డి.ఆర్.కు మించకుండా పెనాల్టీ విధించవచ్చును. పట్టణములలోని ఆక్రమణలకు కూడా పన్ను విధించవలెను. చెల్లించనంత మాత్రాన ఆక్రమణదారుకు చట్టపరమైన ఎటువంటి హక్కులు రావు. సెక్షన్ 4 ప్రకారం విధించిన శిస్తు విషయం ఏ సివిల్ కోర్టు పరిధిలోనికి రావు.

* ఆక్రమణలు గుర్తించి అడంగలు లేక పహాణీ నమోదు చేసిన వెంటనే బి.మెమోలో ఆక్రమించిన భూమి వివరములు, ఆక్రమణ దారు వివరములు, ఆక్రమణ విధానము, ఆక్రమణ స్వభావము, ఆక్రమణ వయస్సు, గత ఫసలీలో విధించబడిన ఆక్రమణ పన్ను వివరములు పూరించి, ఆక్రమణదారుకి చట్టములోని సెక్షన్ 7 ప్రకారము ఆక్రమణ భూమి నుండి తొలగి పోవలసినదిగాను లేదా ఎలా తొలగించరాదో తెలియపర్చ వలసినదిగా సంజాయిషీ నోటీసు (బి.ఎస్.ఓ.లోని Appendix – (XXXII) డూప్లికేటులో తయారు చేసిన తహశీల్దారు సెక్షన్ 7 నోటీసులు సంతకం చేసి పంపిన వెంటనే నోటీసు ప్రతి ఆక్రమణదారుపై అమలు జరపాలి.

* తీవ్ర అభ్యంతరకరమైన ఆక్రమణల నుండి ఆక్రమణదారులను తొలగించుటకు సెక్షన్ 6 తొలగింపు ఉత్తర్వుల నోటీసులు డూప్లికేటులో తయారు చేసి తహశీల్దారు వారికి ఆమోదము నిమిత్తం పంపాలి. అట్టి తొలగింపు నోటీసు జారీ చేస్తూ "Evict & Confiscate" అని ఉత్తర్వులు ఇస్తారు. ఈ ఉత్తర్వులలోగల నోటీసు ప్రతిని ఆక్రమణదారుపై తప్పనిసరిగా అమలు జరిపి, ఆక్రమణ భూమిలో తొలగించని పంటను లేదా కట్టడమును, లేదా వస్తువులను, ప్రభుత్వపరం చేయాలి.

* ఐతే ఆక్రమణ భూమిలో వరిసస్యం నిల్చి ఉన్నట్లయితే, ఆ సస్యం తీసుకొని, భూమి నుండి తొలగిపోవుదునని ఆక్రమణదారు లిఖిత పూర్వకంగా విన్నవిస్తే, పంట తీసుకొనిపోయి, ఆక్రమణ విడిచిపెట్టుటకు అనుమతించవచ్చును.

* గ్రామ పంచాయితీకి లేదా మున్సిపాలిటీకి వారి చట్టముల ప్రకారం దఖలు పడిన భూముల విషయంలో సెక్షన్ : 7 మరియు సెక్షన్ : 6 నోటీసులు జారీ చేయనక్కరలేదు. వారి వారి చట్టముల ప్రకారం ఆక్రమణ తొలగింపు వారే చేసుకొనవలసియున్నది. వారు కోరినచో ఈ చట్ట ప్రకారము చర్చ తీసుకొనవచ్చును.

* ఆక్రమణదారు సెక్షన్ 6(1) ఉత్తర్వుల ప్రకారం తొలగిపోనట్లైతే, లేదా ఉత్తర్వులు అమలు చేయుటలో అడ్డుకున్నట్లైతే, అతనిని సెక్షన్ 6(2) ప్రకారం 30 రోజులు మించకుండ కలెక్టరు కార్యాలయములోగాని, తహశీల్దారు కార్యాలయములోగాని నిర్భంధములో ఉంచవచ్చును. లేదా అదే కాలమునకు వారంటుతో సివిల్ జైలుకు తరలించవచ్చును.

* తొలగింపబడిన ఆక్రమణదారు మరల భూమిలో ప్రవేశించినట్లైతే సెక్షన్ 6(3) ప్రకారము 6 మాసముల జైలు శిక్ష లేక రూ. 1000 /-లు ఫైను లేదా రెండు విధించవచ్చును.

* సెక్షన్ 14 ప్రకారం ఈ చట్ట పరిధిలో జారీ చేసిన ఉత్తర్వులను ఏ సివిల్ కోర్టుకు ప్రశ్నించు అధికారము లేదు.

*"భూమిని నీవు కాపాడు అది నిన్ను కాపాడుతుంది"*

# భూ కబ్జా (నిషేధ) చట్టము 1982

(Act 12 of 1982)

* ఒక వ్యక్తిగానీ లేదా గుంపులుగా వ్యక్తులుగాని, ఎట్టి హక్కు అధికారము లేకుండా దౌర్జన్యముగా, దురుద్దేశ్యముతో ప్రభుత్వము యొక్క స్థానిక సంస్థల దేవాదాయ ధర్మాదాయ సంస్థల యొక్క, ధార్మిక సంస్థల యొక్క, విద్యా సంస్థల యొక్క, వక్ఫు బోర్డు లేదా ప్రైవేటు వ్యక్తుల యొక్క భూములను కబ్జా చేయు ఉద్దేశముతో జరిగే ప్రయాత్నాలను నిరోధించడానికి ఈ చట్టం చేయబడినది.

ఈ చట్టం 29-6-1982 నుండి అమలులోనికి వచ్చింది.

* సెక్షన్ : 3 : ప్రకారము భూ కబ్జా శిక్షించదగు నేరముగా పరిగణించబడుతుంది.

* సెక్షన్ : 4 ప్రకారము : ఈ చట్టం అమలులోనికి వచ్చినప్పటి నుండి ఎవ్వరు భూ కబ్జాకు పాల్పడరాదు. కబ్జా చేసిన వ్యక్తి నేరస్థుడుగా పరిగణింపబడతాడు. అట్టి భూ కబ్జాదారు 6 మాసములకు తక్కువ కాకుండా 5 సం॥ల వరకు కారాగార శిక్ష మరియు రూ. 5000 /-లు వరకు జరిమానాతో శిక్షింపబడును.

* సెక్షన్ : 5 : ప్రకారం ఎవరైన కబ్జా చేసిన భూమిని స్వలాభం కొరకు అమ్మడం, అమ్మకానికి ప్రకటించడం, లేదా వ్యక్తులకు కేటాయించడం, లే-అవుటు చెయ్యడం, ప్లాట్లుగా అమ్మడం, లేదా అమ్మజూపడం, భవనాలు నిర్మించి అమ్మడం, అద్దెకు యివ్వడం, అద్దెలు వసూలు చేయడం, మొదలైన కార్యక్రమాలు చేసే వ్యక్తి, లేదా వ్యక్తులు, అందుకు ప్రోత్సహించే పెట్టుబడి పెట్టే వ్యక్తి భూ కబ్జా దారులవుతారు. అట్టి భూ కబ్జా దారులు 6 మాసములకు తక్కువ కాకుండా 5 సం॥ల వరకు కారాగార శిక్ష మరియు రూ. 5000 /-లు వరకు జరిమానాతో శిక్షించబడతారు.

* సెక్షన్ : 6 : ప్రకారం వ్యక్తి కాకుండా ఏదైనా కంపెనీ భూ కబ్జాకు పాల్పడినట్లయితే, ఆ కంపెనీ తరపున బాధ్యుడైన కంపెనీ వ్యవహారములు చేసే వ్యక్తిని బాధ్యునిగా గుర్తించి పై విధంగా శిక్షించబడతారు.

* సెక్షన్ : 7 మరియు 9 ప్రకారం : భూ కబ్జాకు సంబంధించిన కేసులు త్వరగా పరిష్కరించుటకు స్పెషల్ కోర్టులు నిర్వహించి భూమిపై హక్కుదారులు, అనుమతి పొందిన అనుభవదారులు, దౌర్జన్యముగా భూ కబ్జా జరిగినదా లేదా, ఎవరెవరు భూ కబ్జా వల్ల భూస్వామికి సంభవించిన నష్టం మొదలైన అంశాలపై విచారణ చేసిచ తీర్పు వెలువరించాలి.

ఈ తీర్పు అమలు చేయుటలో ప్రభుత్వము నియమించిన ప్రత్యేక అధికార లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కబ్జా చేసిన భూమిని సొంతదారుకు అప్పగించుటకు, తీర్పు ప్రకారం కబ్జాదారుల నుండి భూ యజమానికి నష్ట పరిహారంగా రావలసిన సొమ్ము యిప్పించాలి.

ఏ కారణము చేతనైనా భూ యమానికి స్వాధీన పరచలేనపుడు దానిని స్వాధీనంలో ఉంచుకొని మేనేజిమెంటు చేస్తూ తర్వాత భూస్వామికి స్వాధీనం చేయవచ్చును. స్పెషల్ కోర్టు ఉత్తర్వులు సివిల్ కోర్టు ఉత్తర్వులు లాగా అమలు జరపాలి.

## రైట్సు ఇన్ లాండ్ మరియు పట్టాదార్ పాస్ బుక్స్ చట్టం - 1971

### సవరణ చట్టములు ఆక్టు 11/80, 1/89, 24/89, 9/94 మరియు 16/2001

* ప్రభుత్వేతర, వ్యవసాయిక (తోటలకు వాడే భూమి కూడా) భూములకు సంబంధించి, హక్కుదారుల వివరాలు తయారు చేసి, వాటిని తాజా పరుస్తూ, వాటి ఆధారంగా పాసుపుస్తకాలు అందించుటకు ఈ చట్టం ఉద్దేశించినది.

* ఈ చట్టం వ్యవసాయేతర భూములకు, ఇతర ప్రభుత్వ భూములకు వర్తించదు.

* కొన్ని సవరణతో సమగ్ర రూపం పొందిన చట్టం 09.06.1989 నుండి క్రియాశీలకమైంది.

* సెక్షన్ (3) ప్రకారం ప్రతీ గ్రామంలో హక్కుదారులకు పట్టాదారు పాసుబుక్కు మరియు టైటిల్ డీడ్‌లు ఇవ్వడమైనది.

* చట్టంలోని సెక్షన్ (5) ప్రకారం హక్కుల రికార్డులు తాజా పరుస్తూ, కొత్తగా సంక్రమించిన హక్కుదారుల వివరాలను రికార్డులలో నమోదు చేసి తాజా పర్చవలెను.

* సాధారణంగా పట్టాదారు మృతి చెందినప్పుడు వారసుడు పేర భూమి మార్చునప్పుడు, జాయింట్ పట్టాల విభజన రైత్వారీ పట్టా హక్కుల ధృవీకరణ పత్రాల అమలు పరిస్థితులలో, కౌలు చట్టం సెక్షన్ (38) క్రింద ధృవీకరణ పత్రం జారీచేసినపుడు, అసైన్ మెంట్ పట్టాలు అమలు చేయునప్పుడు, రిజిస్టర్డ్ విల్లులు, విక్రయ పత్రాల ద్వారా ఆస్తుల బదలాయింపు జరిగినప్పుడు దానపత్రములు (రిజిస్టర్), కోర్టు డిక్రీలు, భూసేకరణ జరిపిన భూములు - పైవన్నీ రికార్డులలో నమోదు చేయుటకు ఈ చట్టంలోని నిబంధనలు సహకరిస్తాయి.

* ఇప్పటికే సెక్షన్ - 3 ప్రకారం అన్ని గ్రామాలలో హక్కుల రికార్డులు తయారు చేయడమైనది. వాటి ఆధారంగా పాసుబుక్కు మరియు టైటిల్ డీడ్‌లు జారీ అయినవి. కొత్తగా హక్కులు సంక్రమించిన వ్యక్తి (90)

రోజులలోగా ఫారం 6-(ఎ)లో సంబంధిత తహశీల్దార్ గారికి తగు ఋజువులతో దరఖాస్తు చేసుకోవాలి. ఇట్టి భూమికి గతంలో పట్టాదారు పాసుబుక్స్ మరియు టైటిల్ డీడ్‌లు ఇచ్చినట్లయితే హక్కులు కోల్పోయిన వ్యక్తి పాసు బుక్స్ మరియు టైటిల్ డీడ్‌లు కూడా జతపరచాలి.

* సెక్షన్ - 4 ప్రకారం సమర్పించిన 6-(ఎ) దరఖాస్తును సెక్షను - (5)లో తెలిపిన విధంగా విచారణ జరిపి తగు ఉత్తర్వులు జారీ చేయాలి. అట్టి మార్పుల వల్ల ప్రభావితమయ్యేవారికి తగు అవకాశం / నోటీసు ఇవ్వాలి. తగు రుజువుల పట్ల సంతృప్తి పొంది తగు ఉత్తర్వులు జారీచేయాలి.

* ఒకవేళ అర్జీ తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసినా, ఉత్తర్వులపై సంతృప్తిలేనిచో తహశీల్దారు ఉత్తర్వులపై (60) రోజులలోపు ఆర్డీవో వారికి అప్పీలు చేసుకొనవచ్చు.

* ఈ దశలో ఆర్జీ స్వీకరణ, తగు నోటీసుల జారీ, తామీలు, తగు విచారణ, అనంతరం ఉత్తర్వులు వాటి అమలు, సకాలంలో పాసుపుస్తకముల జారీ ముఖ్యమైనవి.

## రిజిస్టర్ కానీ సాదా క్రయ దస్తావేజుల క్రమబద్ధీకరణ

* ఆర్ఓఆర్ సాధారణంగా రెవెన్యూల శాఖ నిర్వహించే ప్రధాన విధులలో ఇది ఒకటి.

* జి.ఓ. సంఖ్య 77 రెవెన్యూ తేది : 25-01-2008 ద్వారా తేది : 31-12-2000 లోపు సాదా బాయినామా క్రయివిక్రయాలు జరిగివుంటే, తేది : 31-03-2008 వరకు అర్జీ చేసుకునే అవకాశం కల్పించినారు.

* ఫారం - 10 దరఖాస్తులు స్వీకరించిన పిదప వాటిని కార్యనిర్వహక ఉత్తర్వుల ప్రకారం ఒక రిజిస్టర్‌లో నమోదు చేసి ఆర్డీవో గారి సంతకం తీసుకోవలెను.

* అమ్మినవారికి, కొన్నవారికి నోటీసులు జారీ చేయవలెను ఆక్షేపణలు వున్నట్లయితే వ్యక్తిగత అవకాశం ఇచ్చి సాక్ష్యాలు, తగు రుజువులు పరిశీలించి, అట్టి విక్రయంపై సంతృప్తి పొందిన ఎడల తగు ఉత్తర్వులను జారీ చేయవలెను.

* అట్టి ఉత్తర్వుల ఆధానంగా సబ్-రిజిస్ట్రర్ గారి నుండి తగు విలువ వివరాలు తెప్పించుకొని, స్టాంపు డ్యూటీకి సంబంధించిన ఉత్తర్వుల మేరకు పైకము చెల్లించి, చలానా యుక్తముగా సమర్పించిన ఎడల తగు ఉత్తర్వులు జారీచేయవలెను.

* అట్టి ఉత్తర్వులు తిరిగి 'మార్పులకు' ఆమోదం పొంది, రికార్డులలో పొందుపర్చి, పట్టాదారు పాసుబుక్స్ మరియు టైటిల్ డీడ్‌లు జారీచేయాలి.

* ఇది చాలా జాగ్రత్తగా నిర్వహించవలసిన విధి. అట్లు జారీ చేసిన ఉత్తర్వులు జాగ్రత్తగా ముగించి, రికార్డు రూములలో అప్పీల్లనిమిత్తము భద్ర పర్చవలెను.

# భూసంస్కరణలు
# (వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి) చట్టం 1973

**1. ఉద్దేశ్యము :** వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి నిర్ణయించి, గరిష్ట పరిమితికి మించియున్న మిగులు భూమిని ప్రభుత్వము స్వాధీన పరుచుకొని అట్టి భూమిని భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ కూలీలకు, వృత్తి పనివార్లకు, సాగుకుగాని, నివాస స్థలములుగా గానిమంజూరు చేసి వారియొక్క సాంఘిక మరియు ఆర్థిక స్థితిని మెరుగు పరిచే ఉద్దేశ్యమంతో ఈ చట్టం చేయబడింది. ఈ చట్టం 01.01.1975 తేదీ నుండి అములులోనికి వచ్చినది.

**2. కుటుంబము నిర్వచనము :**

ఈ చట్టం ప్రకారం (1) కుటుంబం (ఐలిటీ 3(6)) అనగా భార్య, భార్త ముగ్గురు మైనర్లుగల కుటుంబం, (2) వివాహము కాని మేజరు కుమారుడు, (3) భర్త చనిపోయిన కోడలు ఆమె మైనర్లు, (4) వివాహమైన మేజరు 1 మైనరు కుమారుడు, అతని భార్య, వారి మైనర్లు గల ఒక్కొక్క కుటుంబమునకు సెక్షన్ : 5 : ప్రకారము ప్రామాణికా కమతములకు అర్హత ఉంటుంది. వివాహమైన కుమార్తెలు (మైనరైనా, మేజరైనా) కుటుంబములోని సభ్యులుగా పరిగణింపబడరు.

**3. ప్రామాణిక కమతములు వర్గీకరణ :**

ప్రామాణికములను తరం, భూసార వర్గీకరణ, సాగునీటి సౌకర్యాల అందుబాటు, భూమిని వినయోగించే విధానం ఆధారంగా (సీలింగు యూనిట్‌లు) నిర్ణయించడం జరిగి (చట్టంలో సెక్షన్ –5లో) పల్లపునేలను ఒక పంట పల్లపునేల, రెండు పంటల పల్లపు నేలలుగా వర్గీకరించబడి ఒక్కొక్క రకం పల్లపునేల ఆరు తరగతులుగా విభజింపబడినవి. అట్లే మెట్టనేల 5 తరగతులుగా విభజింపబడినది. ఈ దిగువ ప్రామాణిక కమత విస్తీర్ణములను గమనించదగును.

**పంటనేల తరగతి ప్రామాణిక కమతము యొక్క పరిమాణము (విస్తీర్ణము)**

| పల్లపునేల (వెట్) | రెండు పంటల పల్ల(తరి)పు నేల | | ఒక పంట పల్ల(తకి)పు నేల | |
|---|---|---|---|---|
| | హెక్టార్లు | ఎకరములు | హెక్టార్లు | ఎకరములు |
| ఎ. తరగతి | 4.05 | 10.00 | 6.07 | 15.00 |
| బి. తరగతి | 4.86 | 12.00 | 7.28 | 18.00 |
| సి. తరగతి | 5.46 | 13.50 | 8.09 | 20.00 |
| డి. తరగతి | 6.07 | 15.00 | 9.11 | 22.50 |
| ఇ. తరగతి | 6.68 | 16.50 | 10.12 | 25.00 |
| ఎఫ్. తరగతి | 7.28 | 18.00 | 10.93 | 27.00 |

| మెట్ట (ఖుష్కి) నేల | హెక్టార్లు | ఎకరములు |
|---|---|---|
| జి. తరగతి | 14.16 | 35.00 |
| హెచ్. తరగతి | 16.19 | 40.00 |
| ఐ. తరగతి | 18.21 | 45.00 |
| జె. తరగతి | 20.23 | 50.00 |
| కె. తరగతి | 21.85 | 54.00 |

**4. ఐదుగురు సభ్యులకు మించి యున్న కుటుంబ ప్రామాణిక కమతము :**

సెక్షన్ : 4 ప్రకారం ఐదుగురు సభ్యులు (భార్య భర్త, ముగ్గురు మైనరు పిల్లలు) గల కుటుంబమును ఒక యూనిట్ పరిగణించాలి. ముగురు మైనర్ల కంటే ఎక్కువగా ఉన్న ప్రతి మైనరుకు 1/5 వంత ప్రామాణికా కమతము చొప్పున కలుపుచూ, రెండు యూనిట్లకు కుదించవలెను (మాగ్జిమమ్ 2 యూనిట్లు) పై రెండవ పేరాలో తెలియజేసిన కుటుంబములకు ఒక్కొక్క యూనిట్ చొప్పున కమతములు కలిగియుండవచ్చును.

**5. డిక్లరేషను దాఖలు :**

పై పరిధులను దృష్టిలో వుంచుకొని, భూస్వామి తనకు గల భూ కమతముల వివరములతో సెక్షన్ 8 ప్రకారం భూ సంస్కరణల ట్రిబ్యునల్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి (ప్రిసైడింగ్ అధికారి వద్ద డిక్లరేషను దాఖలు చేయాలి).

**6. డిక్లరేషనుపై దాఖలు :**

డిక్లరేషను చేరిన పిదప ట్రిబ్యునల్ వారి సెక్షన్ 9 ప్రకారము డిక్లరేషనులో గల కమతముల వివరములు ప్రకటించి, వాటి వినియోగముపై సమగ్ర విచారణ జరిపి అట్టి భూస్వామి సీలింగు పరిమితికి మించి కలిగియున్న భూమిని నిర్ధారించాలి.

**7. మిగులు భూమిని స్వాధీనపరుచుకొటను :**

సీలింగు పరిమితికి మించి భూమియున్న భూస్వామి సెక్షన్ 10 ప్రకారం ప్రభుత్వానికి (మిగులు భూమిని) అప్పగించాలి. అప్పగించదలచుకున్న మిగులు భూమి వివరములు ట్రిబ్యునల్‌కు అందజేయకపోయినా, అందజేసిన వివరములు పరిశీలించిన మీదట అట్టి భూమి సాగుకు గాని, నివాసమునకుగాని యోగ్యముకాదని తలచినా, ట్రిబ్యునల్ తనంతటతానుగా మిగులు భూమిని ఎంపిక చేసి, ఆ భూమిని సరెండరు చేయవలసినదిగా డిక్లరెంటుకు తెలియపర్చవచ్చును. సరెండురు చేసిన లేదా ఎంపిక చేసిన మిగులు భూమి వివరములతో మిగులు భూమిని ప్రకటించాలి. సెక్షన్ 11 ప్రకారం మిగులు భూమిని రెవెన్యూ డివిజనల్ అధికారి (ట్రిబ్యునలు) స్వాదీనపరుచుకోవాలి. లేదా స్వాధీనపరుచుకొనుటకు తహశీల్దారు ఉత్తర్వులు యివ్వవచ్చును.

**8. మిగులు భూములకు సొమ్ము చెల్లింపు :**

సెక్షన్ : 15 ప్రకారం స్వాధీనపరుచుకొన్న భూములకు ఈ క్రింది (రెండవ షెడ్యూలు) విధంగా విలువ కట్టి సరెండరు చేసిన డిక్లరేంట్‌కు సొమ్మును రొఖ్ఖ రూపంలోగాని బాండ్ల రూపంలోగాని యివ్వడం జరుగుతుంది.

| స్వాదీనం పొందిన భూమి యొక్క శిస్తు రేటు ఈ క్రింది విధంగా ఉంటే | ఎన్నిరెట్ల భూమి శిస్తు భూమి విలువగా నిర్ధారించబడుతుంది | ఈ దిగువ మొత్తానికి తక్కువ కాకుండా య 1 కి ఎంతైతే అంత |
|---|---|---|
| య 1 కి | య 1 కి | |
| ఎ) రూ. 50/– అయినచో | 100 రెట్లు | రూ. 5000/– |
| బి) రూ. 50/– రూ. 150 /– మధ్య | 50 రెట్లు | రూ. 7500/– |
| సి) రూ. 150/–లు రూ. 500/– మధ్య | 20 రెట్లు | రూ. 10,000/– |

పై విలువతోబాటు రూ.లు 11 ప్రకారం చెట్లకు, కట్టడములకు నిర్ణయించిన విలువకూడ చెల్లించడం జరుగుతుంది.

సెక్షన్ 16 ప్రకారం డిక్లరంటుతో బాటు మిగులు భూమి విలువను పొందే హక్కు గల వారిని నిర్ధారించి, వారికి గల హక్కుల ప్రకారం విలువను విభజించి, చెల్లించాలి.

**9. అప్పీలు :**

సెక్షన్ 20 : ప్రకారము ట్రిబ్యునల్ /- రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులకు సంతృప్తి చెందనిచో అట్టి ఉత్తర్వులపై 30 రోజులలోగా అప్పిలేట్టు ట్రిబ్యునల్‌లో అప్పీలు దాఖలు చేసుకోవచ్చు. ప్రభుత్వం తరపున ఆథరైజ్డు ఆఫీసరు కూడా అప్పీలుకు వెళ్లవచ్చు. (రూ.లు - 15)

**10. రివిజను :**

సెక్షన్ 21 : ప్రకారము వ్యక్తిగాని, ప్రభుత్వముగాని, అప్పిలేట్ ఉత్తర్వులకు సంతృప్తి చెందనిచో అట్టి ఉత్తర్వులపై 90 రోజులలోగా (రూల్ 17) హైకోర్టులో రివిజను ఫైలు చేయవచ్చు. (రూ.లు - 17).

**11. మిగులు భూమి పంపిణీ :**

సెక్షన్ 14 ప్రకారం : ప్రభుత్వ స్వాధీన పరుచుకొన్న మిగులు భూమిని వ్యవసాయ కూలీలకు, వృత్తి పనివారలకు, భూమిలేని పేదలకు, బడుగు బలహీన వర్గాల వారికి సాగుకుగాని, ఇండ్ల స్థలములకుగాని కేటాయించాలి. మిగులు భూమిలో కనీసం సగం భూమి షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల వారికి మిగతా సగంలో కనీసం 2/3వ వంతు వెనుకబడిన తరగతుల వారికి ఏజెన్సీ ఏరియా (షెడ్యూల్డు ఏరియా)లో స్వాధీనపరుచుకొన్న మిగులు భూమిని పూర్తిగా గిరిజనులకే కూటాయించాలి.

**12. లబ్ది దార్లు చెల్లించవలసిన సొమ్ము, నిబంధనలు :**

కేటాయింపు పొందిన లబ్దిదారు కేటాయించిన భూమిపై చెల్లించదగు భూమి శిస్తుకు 50 రెట్ల సొమ్ము (చెట్లు కట్టకమనుల విలువతో కలిపి) భూమి విలువగా ప్రభుత్వానాకి ఒక్కసారిగా గాని, 15 సం॥లలో సమాన సాలీనా వాయిదాలలో గాని చెల్లించాలి.

మిగులు భూమిని పొందిన లబ్దిదారు అట్టి భూమిని వంశ పారంపర్యముగా అనుభవించవలసినదేగాని, అన్యాక్రామాంతము చేయరాదు.

భూమి విలువ చెల్లించకపోయినా, కేటాయింపు షరతులను ఉల్లంఘించినా లబ్దిదారు కేటాయింపు పొందిన భూమిని కోల్పోతాడు. రెవెన్యూ డివిజనల్ అధికారి అట్టి భూమిని రెజ్యూమ్ చేయాలి.

# ఇనాం భూముల రద్దు చట్టము - 1955

ఈ చట్టము ద్వారా తెలంగాణ ప్రాంతములో యున్న రకరకాల ఇనాముల తేది : 20.06.1955 రద్దు కాబడి ప్రభుత్వ పరమైనవి. పర్యవసానంగా ఇతర పట్టా భూములపై వసూలు చేయబడు భూమి శిస్తు పూర్తిగా రద్దయిన భూములపై కూడా వసూలు చేయబడినది. ప్రభుత్వము వారు ఇట్టి రద్దు చేయబడిన ఇనాము భూములలో గ్రామ అవసరాలకు, పశువుల మేతకు, గనుల, క్వారీలు, చెరువులు మరియు ఇతర జలాధారాలు, చెరువు షికాలు, వాగులు, వరదలుగా ఉపయోగించని భూములకు మాత్రమే పట్టా సర్టిఫికెట్లు ఇచ్చుటకు గాను, తేది : 27.06.1975న జి.ఓ.ఎమ్.ఎస్.నెం - - 870 (రెవెన్యూ) ద్వారా ఆదేశాలు జారీ చేసినారు.

ఎట్టి పరిస్థితుల్లోను చట్ట ప్రకారము ఎవరికైనను 4 1/2 ఫ్యామిలీ హెూల్డింగులకన్న ఎక్కువ భూమిని పట్టా చేయుటకు వీలు లేదు. పట్టా పొందిన వ్యక్తుల చట్టములో పొందుపరచిన మేరకు ప్రతిఫలము చెల్లించవలసియుండును. అయితే పట్టాలు పొందుటకు అర్హులైన వారు, సెక్షన్ 4 కింద ఇనాందారులు సెక్షన్ 5 క్రింద ఖాబిజ్ ఖదీము సెక్షన్ 6 కింద శాశ్వత కౌలుదారులు, సెక్షన్ 7 క్రింద రక్షిత కౌలుదారులు మరియు సెక్షన్ 8 క్రింద అరక్షిత కౌల్దార్లు (Non-Protected tenants) వారు చెల్లించవలసిన ప్రతిఫలము దిగువ సూచించిన మేరకు యుండగలదు.

1. ఇనాందారు - భూమి శిస్తు మరియు మాఫీ రకానికి మధ్యనున్న భేదమునకు 25 రెట్లు.
2. ఖాబిజ్ ఖరీదు -
3. శాశ్వత కౌల్దారు - ఖుష్కి భూమి అయిన 25 రెట్లు, తరి అయినచో 9 రెట్లు భూమి శిస్తు.
4. రక్షిత కౌల్దారు - ఖుష్కి భూమి అయినచో 40 రెట్లు, తరి అయినచో 13 రెట్లు భూమి శిస్తు.
5. అరక్షిత కౌల్దారు - ఖుష్కి భూమి అయినచో 60 రెట్లు, తరి అయినచో 25 రెట్లు భూమి శిస్తు.

చట్టము కింద పట్టాలు పొందుటకు వ్యక్తులు తేది : 01.11.1973న, వారు ఏ ఇనాం భూములపై పట్టా హక్కు కోరుచున్నారో అట్టి భూములపై ఖబ్జా కలిగి యుండవలెను. ఫారం నెంబరు - 1పై, పట్టాకోరు వ్యక్తులు, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకొనినచో, జి.ఓ.ఎమ్.యస్. నెం- 870 (రె - తేది 27.06.1975 ద్వారా జారీ చేయబడిన నిబంధనలలో పొందు పరచిన మేరకు విచారణ జరిపి ఫారం నెంబరు పైన అట్టి ఇన్నాం భూమిని స్వాధీన పరచినట్లు సర్టిఫికెటు (Occupancy Tight Certificate) జారీ చేయును. పై సర్టిఫికెటు ద్వారా పొందిన స్వాధీన హక్కులు తేది : 01.11.1973 నుండి ఇవ్వబడినట్లుగా పరిగణించబడునని, ఆంధ్రప్రదేశ్ హై-కోర్టువారు కేసు నెం.1995 (2) An.W.R. 116లో నిర్ణయించినారు.

చట్టములోని (15)వ సెక్షన్ ప్రకారము ఇనాం భూములు ప్రభుత్వ పరమైన తేది అనగా 20.07.1955 నుండి ఇనాం దారు ప్రతిఫలము పొందు హక్కు కలిగియుండును. ఇట్టి ప్రతిఫలముపై సం॥కి నూటికి రూ.2.75 పైసల వడ్డీ కూడా పొందుటకు హక్కు కలిగియుండును.

# కౌల్దారీ మరియు వ్యవసాయ భూముల చట్టము - 1950

ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతములో భూ-యాజమానులకు, కౌలుదారులకు మధ్యగల సంబంధములను క్రోడీకరించి కౌలుదారుల హక్కులకు రక్షణ కల్పించు సంకల్పముతో ఈ చట్టము రూపొందించబడినది.

* ఈ చట్టములో రెండు కౌలు పద్ధతులున్నవి -

**1. రక్షిత కౌలు దారు, 2) సామాన్య కౌలుదారు**

చట్టములోని 34 & 37-ఎ సెక్షన్‌ల ప్రకారము అర్హులైనా కౌల్దార్లందరకు రక్షిత కౌల్దార్ల సర్టిఫికెట్లను తహశీల్దారులు జారీ చేయు అధికారము కలదు. అయితే మైనర్లు, నేవీ, మిలటరీ మరియు వాయు సేనలో పనిచేయు వారి భూములకు మాత్రము కొంత మేరకు మినహాయింపు ఇవ్వబడినది. పై సర్టిఫికెట్లు కలిగియున్న రక్షిత కౌలుదారులు ఒక వేళ అట్టి భూములపై ఖబ్జా లేని తీరుకు సెక్షన్ 36లో పొందుపరచిన మేరకు తహశీల్దారు అట్టి భూమిని తమ స్వాధీనములో తీసుకొని, సర్టిఫికేట్ కలిగి యున్న కౌల్దారు స్వాధీనములో ఇవ్వవలయును.

సెక్షన్ 40 ప్రకారము రక్షిత కౌల్దారు హక్కులు వాసరత్వంగా సంక్రమించవలసినదేకాని, అన్యాక్రాంతము చేయరాదు. మరణించిన రక్షిత కౌల్దారు యొక్క వారసులు అతని యొక్క రక్తసంబంధీకులుగాని, పెంపుడు పిల్లలుగాని, భార్య (పునర్వివాహము కాకుండా యున్నంతకాలము) గాని మాత్రమే అయి యుండవలెను.

రక్షిత కౌల్దారు భూమిపై 60% హక్కులు కలిగియుండును. మిగతా 40%కు మాత్రమే భూస్వామి హక్కుదారుడు. సెక్షన్ 31 రక్షిత కౌల్దారుల భూముల కోర్టు డిక్రీ ద్వారా జప్తుకి గాని, అమ్మకానికి గాని వీలు లేదు.

*** సెక్షన్ 38 ఇ :**

ఈ సెక్షన్‌లో పొందుపరచిన నిబంధనల మేరకు రక్షిత కౌల్దారు తమకు సర్టిఫికేట్ ద్వారా సంక్రమించిన భూములపై పూర్తి యాజమాన్య హక్కులను పొందు వీలు కల్పించనైనది. ఇందుకు సంబంధించి ప్రభుత్వము వారు తేది 22.02.1973న జి.ఓ.ఎమ్.యస్.నెం.125(జి) శాఖ ద్వారా ఆదేశాలు జారీ చేసినారు. ఈ ఉత్తర్వు తేది: 01.01.1973 నుండి అమలులోకి తేబడినది. పై సూచిక ప్రభుత్వ ఉత్తర్వు మేరకు అర్హుడైన రక్షిత కౌల్దారు తాను పొందిన యాజమాన్య హక్కులకు ప్రతిఫలంగా ఖుష్కి భూమి అయినచో 60 రెట్లుల, తరి అయినచో 24 రెట్లు భూమిని శిస్తు చెల్లించవలసి యుండును. యాజమాన్య ధృవీకరణ పత్రాన్ని గతములో అదనపు రెవిన్యూ డవిజనల్ అధికారి (భూ సంస్కరణలు) జారీ చేసేవారు. ప్రస్తుతము ఈ అధికారాన్ని సంబంధిత రెవిన్యూ డివిజనలు అధికారి / సబ్ కలెక్టర్ / అసిస్టెంటులు కలెక్టరు గారికి బదిలీ చేయబడినది.

అయితే సర్టిఫికెటు జారీ చేయుటకు ముందు, డివిజనులు అధికారి, యాజమాన్య హక్కులు కోరు రక్షిత కౌల్దారుకు ఒక ఫ్యామిలీ హోల్డింగుకన్న ఎక్కువ భూమి యుండకుండా, భూస్వాకి రెండు ఫ్యామిలీ హోల్డింగులకన్నా తక్కువ యుండకుండా జాగ్రత్త పడవలెను. ఈ షరతుకు లోబడి మాత్రమే సర్టిఫికేట్ జారీ చేయవలెను.

రక్షిత కౌల్దారు హక్కులు చట్టములోని 19వ సెక్షన్‌లో పొందుపరచబడిన షరతులకు లోబడి మాత్రమే అనుభవించవలెను. అందుకు ఏ మాత్రము భిన్నంగా జరిగినచో తహశీల్దారు తగు విచారణానంతరము రక్షిత కౌల్దారు హక్కులను రద్దు ఏయు వీలు కల్పించబడినది.

తహశీల్దారు మరియు ఆర్డీవోగారల చర్యలపై కలెక్టరుకు అప్పీలు చేయవచ్చు. సెక్షన్ 91 క్రింద హైకోర్టులో రివిజను పిటీషన్ చేసుకొను ఏర్పాటు చట్టములో కల్పించబడినది. సెక్షన్ 99 క్రింద ఈ చట్టములో పొందు పరచిన విధంగా కాకుండా తహశీల్దారు. ట్రిబ్యునలు, కలెక్టరు, చీఫ్ కమీషనర్ భూపరిపాలన లేక ప్రభుత్వము వారి ఇచ్చిన ఉత్తర్వులను ఏ సివిలు మరియు క్రిమినలు కోర్టులలో అయినా సవాలు చేయ వీలులేదు.

## ఆక్యుపెంట్స్ ఆఫ్ హోమ్ స్టెడ్సు - కన్ఫర్మెంట్ ఆఫ్ ఓనర్‌షిప్ చట్టం 1976

### 1. ముఖ్య ఉద్దేశ్యము :

గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ రంగంలోని పనిచేసే భూమి లేని రైతు కూలీలు, షెడ్యూలు కులాల వారు, బలహీనవర్గాల వారు, చేతి వృత్తుల పనివారు భూస్వాముల పట్టా భూములలో నివాస గృహాలు నిర్మించుకొని నివాసమున్నచో అట్టి స్థలాలు నుండి అనుభవదారులను, భూస్వాములు తొలగించకుండ నిరోధించటకు, అట్టి ఇండ్ల స్థలాలపైన హక్కులను కల్పిస్తూ వారికి తగు రక్షణ కల్పించుటకై ఈ చట్టము రూపొందించబడినది. ఈ చట్టం తేది : 14.08.1975 నుండి అమలులోనికి వచ్చినది. ఈ చట్టం అమలు చేయుటకు తహశీల్దారు “ఆథరైజ్డు”గా వ్యవహరిస్తారు.

## 2. నివాస స్థలంపై హక్కు :

ఈ చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం : పై కేటగిరీ వ్యక్తులు తేది : 06.10.1971 నాటికి నివాసము ఏర్పరచుకుంటే భూస్వామి అట్టి వారిని తొలగించరాదు. 06.10.1971 తేదీ నాకటి ఆ స్థలం ఇల్లు కట్టుకొని నివసించుచుండగా ఈ చట్టం అలులోనికి వచ్చేలోగా భూస్వామి అట్టి వారిని తొలగించినచో, తొలగింపబడిన అనుభవదారుని హక్కు ప్రవేశపెట్టి, ఆ స్థలంపై యాజమాన్య హక్కు కల్పించవలసి ఉంది.

సెక్షన్ - 5 ప్రకారం చట్టం అమలు నాటికి నివస్తున్న లేదా సెక్షన్ 4(3) ప్రకారం పునః ప్రవేశపెట్టిన నివాసి ఆ నివాస స్థలమునకు హక్కుదారు అవుతారు. ఐతే నివాస స్థలం విస్తీర్ణం యం. 05 సెంట్లకు మించరాదు. హక్కు పొందిన నివాస స్థలం వంశపారంపర్యముగా అనుభవించాలి. కాని అన్యాక్రాంతం చేయరాదు.

## 3. హక్కు పొందు విదానము :

సెక్షన్ - 6 ప్రకారం - నివేశన స్థలంపై హక్కును పొందగోరు నివాసి రూలు - 3 ప్రకారం ఫారం - 1లో దరఖాస్తు చేసినచో, లేదా తహశీల్దారు తనంతటతానుగా రూలు - 4లోని సూచనల ప్రకారం దర్యాప్తు నిర్వహించి చట్టం అమలులో వచ్చే నాటికి దరఖాస్తుదారు భూమిలో నివసించుచున్నదీ, నివశించుచ్నుచో ఆక్రమించిన విస్తీర్ణం, ఆ విస్తీర్ణానికి నివాసి చెల్లించవలసిన విలువ శిస్తు రేటు ప్రకారం ఆ విస్తీర్ణానికి లెక్క కట్టిన శిస్తుపై 50 రెట్లు మొత్త నిర్ధారించి, స్థలం విలువ ఒకేసారి గాని లేదా 15 సం॥రాలలో సమాన వార్షిక వాయిదాలలో చెల్లిచేలా ఉత్తర్వులు జారీ చేయాలి. స్థలం విలువ చెల్లించిన పిదప "ఓనర్ షిప్" సర్టిఫికెట్ జారీ చేయాలి. సర్టిఫికెట్టు పారం 2లో యివ్వాలి.

## 4. హక్కుపై వివాదము :

సెక్షన్ - 7 ప్రకారం : నివాస స్థలం గురించి భూస్వామి - అనుభవదార్ల మధ్యగల వివాదము లేదా నివాసి వ్యవసాయ, వ్యవసాయ కూలీ లేదా చేతి వృత్తుల పనివారుకారని గాని, నివాస గృహ నిర్మాణ విషయంలో గాని వివాదము ఉన్నయో, అట్టి వివాదముపై తహశీల్దారు సమగ్ర విచారణ జరిపి తగు ఉత్తర్వులు జారీచేయాలి.

## 5. అప్పీలు :

భూస్వామిగాని, నివాసిగాని తహశీల్దారు వారి తీర్పు, ఉత్తర్వులకు సంతృప్తి చెందనిచో సెక్షన్ - 8 ప్రకారము ఉత్తర్వులు తేదీ నుండి 60 రోజులలోగా రెవెన్యూ డివిజినల్ అధికారి వద్ద అప్పీలు చేసుకొనవచ్చు. అప్పీలు పిటీషనుపై రూ. 2/-ల కోర్టు ఫీజు బిళ్ల అతికించాలి. రెవెన్యూ డివిజనల్ అధికారి రూల్ 7 (5) ప్రకారం అప్పీలు పై విచారణ జరిపి ఉత్తర్వులు జారీచేయాలి.

## 6. రివిజను :

సెక్షన్ 9 ప్రకారము : అప్పీలు తీర్పుపై భూస్వామిగాని, నివాసిగాని జిల్లా కలెక్టరు వారి వద్ద రివిజను దాఖలు చేసుకోవచ్చు. లేదా కలెక్టరు వారు తనంతట తానుగా దిగువ అధికార్ల రికార్డులు పరిశీలించి, తగు విధముగా రివిజను ఉత్తర్వులు జారీ చేయవచ్చును.

## 7. సివిలు కోర్టుల పరిధి నుండి మినహాయింపు :

సెక్షన్ 11 ప్రకారం - ఈ చట్టం పరిధిలో తీసుకోను చర్యలను ప్రభుత్వముపైగాని, అమలు చేయు అధికార్లపై గాని, నివాసిపై గాని ఏ సివిల్ కోర్టు ప్రశ్నించు అధికారము లేదు.

# రెవెన్యూ సమన్ ఆక్టు

(The Telangana Revenue Summon Act III of 1969)

జిల్లా కలెక్టర్, సబ్ – కలెక్టర్, అసిస్టెంటు కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, తహశీల్దారు, మరియు డిప్యూటి తహశీల్దారు ఏ వ్యక్తిని అయనను సాక్షిగా పిలిచే అధికారము కలిగి ఉన్నారు. ఫారం నెం. 1లో అట్టి సాక్షిని పిలిచి సాక్ష్యము ఇచ్చుటకు, లేదా డాక్యుమెంట్లు సమర్పించుటకు కోరవచ్చును. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించుటకు ఫారం నెం. 2లో నోటీసు జారీ చేయాల్సి ఉండును. ఫారం నెం. 1 & 2 నోటీసులు సంబంధిత వ్యక్తిపై తామీలు చేయవలెనె. అట్టి వ్యక్తి అనారోగ్యముతో ఉన్నట్లు, లేదా వృద్ధాప్యముతో నడవలేని స్థితిలో అతను మాజరగుటకు అశక్తుడైనచో అధికారి తన క్రింద స్థాయి అధికారిని సాక్షి వద్దకు పంపి సాక్ష్యము లేదా డాక్యుమెంట్లు సేకరించవచ్చును.

కేసుతో సంబంధము లేని మూడో వ్యకిని సాక్షిగా పిలువవలసి వచ్చినపుడు అతనికి నిబందనల ప్రకారం ప్రయాణపు ఖర్చు, మరియు దినసరి బత్యం చెల్లించాలి. ఇట్టి బత్యం ఖర్చు ముందుగా ప్రతివాదులు అర్జివాదులు అర్జిదారులు నుండి డిపాజిట్ చేయించాలి. అయితే సాక్ష్యానికి హాజరైన వ్యక్తి 8 కిలోమిటర్ల దూరమునకు ఎక్కువగా ఉండి, అతన హాజరైనచో అతను విచారణాధికారి ముందు (రెవిన్యూ అధికారి 6 గం॥లకు మించి ఉపస్థితి అయి ఉన్నచో ఇట్టి బత్యం పొందుటకు అర్హులై ఉన్నారు).

# నీటి పన్ను చట్టం 1988

### * తహశీల్దారు జారీ చేయు నోటిఫికేషను, విచారణ, నీటిపన్ను నిర్ణియం :

పై విధంగా నోటిపై చేయబడిన నీటి వనరుల తరగతులను బట్టి సెక్షన్ 5లోని అధికారమును పురస్కరించి, తహశీల్దారు ప్రతి గ్రామంలోను రైతులు చెల్లించవలసిన నీటితీర్వా (సెక్షన్ – 3) ప్రకారము నిర్ధారణ చేసి, ఒక్కొక్క వనరు క్రింద గల భూముల వివరములు వారు చెల్లించవలసిన నీటి తీరువా వివరములతో నోటిఫికేషను ఫారం – 3లో జారీ చేస్తూ రూలు 4(1) ప్రకారము గ్రామచావిడి, (పంచాయితీ) నోటీసు బోర్డులో, తహశీల్దారు కార్యాలయము, నోటీసు బోర్డులలో ప్రచురించాలి. అట్లు ప్రచురించిన 30 రోజులలోగా ఆక్షేపణలున్న భూకామందు తన ఆక్షేపణలు తెలియజేయాలి. అట్టి ఆక్షేపణలు పరిశీలించి, తహశీల్దారు తగు ఉత్తర్వులు జారీ చేయాలి. ఆక్షేపణలు రానిచో నిర్ణయించిన నీటిపన్ను ఖాయమవుతుంది.

### * భూమి శిస్తు బకాయిగా వసూలు :

సెక్షన్ 7 మరియు 8 ప్రకారం నీటి తీర్వా విధించిన ఫసలీ అంతమయ్యేలోగా చెల్లించకపోతే, ల్యాండు రెవెన్యూ బకాయిగా రెవెనన్యూ రికవరీ చట్టం ప్రకారం వసూలు చేయవచ్చు.

### * న్యాయస్థాన పరిధి మినహాయింపు :

సెక్షన్ 11 ప్రకారము : ఈ చట్ట పరిధిలో నిర్ణయించిన నీటి గురించి ఏ న్యాయస్థానము ప్రశ్నించుటకు అధికారములేదు.

### * నీటి పన్ను రేట్లు :

ఈ చట్ట ప్రకారము నిర్ణయించిన నీటి పన్ను రేట్లు ఈ క్రింది విధంగా ఉంటాయి.

| క్రమ సంఖ్య | పంట వివరణ | ఎకరము ఒక్కింటికి నీటి తీర్వా మొదటి తరగతి జలాధారము రూ. | రెండవ తరగతి జలాధారము రూ. |
|---|---|---|---|
| 1. | మొదటి లేక ఒకే మాగాణీపంట | 200.00 | 100.00 |
| 2. | రెవీండవ, మూడవ మాగాణీ పంట | 150.00 | 100.00 |
| 3. | మొదటి పారుదల మెట్ట పంట | 100.00 | 60.00 |
| 4. | రెండవ, మూడవ పారుదల మెట్ట పంట | 100.00 | 60.00 |
| 5. | ఫసలీలో డోఫసల్ - పంట (చెరకు, అరటి మొ॥వి) | 350.00 | 350.00 |
| 6. | సంవత్సరంనకు చేపల చెరువులకు | 500.00 | 500.00 |

*** నీటి తీరువా :**

మెరక భూమిగా పరిగణన నీటి తీర్వా విధించవలసిన మాగాణీ (నంజ / పల్ల (తరి)) మరియు మెరక (పుంజ / మెట్ట (ఖుష్కి)) భూములను మెరక భూమలుగానే పరిగణించాలి.

**- : గమనిక : -**

| క్రమ సంఖ్య | రద్దుకాబడిన / వసూలు చేయరాని అయిటములు | ప్రభుత్వ ఉత్తర్వులు తేదీ |
|---|---|---|
| 1. | గంతలో విధించే సెస్సులు వసూలు చేయనవసరం లేదని వివరించపడినది | Govt. Memo. No. 956ILR3197-3 Revenue Dt. 29.01.1997 |
| 2. | ల్యాండు సెస్సు (లోకల్ సెస్సు, విద్యా సెస్సు) వసూలు చేయనవసరం లేదని వివరించబడింది. | GO Ms. No. 267/Rev Dt. 18.04.98 |
| 3. | ల్యాండు సెస్సు (లోకల్ సెస్సు, విద్యా సెస్సు) రద్దు చేసినారు. | |
| 4. | డ్రైనేజి సెస్సు, మైంటెనెన్సు ఫీజు రద్దు చేశారు. | GO Ms No. 257/ Rev Dt. 18.04.98 |
| 5. | వాణిజ్య పంటలపై ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక సెస్సు విధింపు లేదు. | |
| 6. | బాకీ దారుల జాబితాను నీటి వినియోగ దారుల సంఘము వారికి తెలియజేయాలి. | GO Ms No. 175/ Rev Dt. 10.03.98 |
| 7. | గ్రామ పంచాయితీకి జమ చేయవలసిన నీటితీర్వా (వసూలైన మొత్తంలో) 100% | GO Ms No. 347/ Rev Dt. 21.04.99 |

భూమి శిస్తు, సెస్సులు, డ్రైనేజి సెస్సు, మెయిన్‌టెనెన్సు ఫీజు రద్దు కాబడినందున, ప్రభుత్వ జలవనరుల నుండి పారుదల నీటి సౌకర్యం పొందే భూములపై నీటి పన్ను మాత్రమే విధించి, వసూలు చేయవలసి వున్నది.

ప్రభుత్వ జలవనరుల నుండి ఆక్రమణదారు దిగువ ఆయకట్టుదార్లకు అసౌకర్యం నీటి సరఫరాలకు అంతరాయం కలుగజేయకుండా, నీటి వనరులను పాడు చేయయకుండా, నీటి ప్రవాహములకు అడ్డుకట్టు వేయకుండ, నీటి పారుదల పొందినచో నీటిపన్ను చట్ట ప్రకారము విధించవచ్చును.

## * వసూలైన నీటి తీరువా కేటాయింపు :

వసూలైన నీటి తీరువా ఈ క్రింది విధముగా విభజింపబడి నీటి పారుదల శాఖకు నీటి పారుదల యాజమాన్య సంస్థలకు కేటాయిస్తూ, వారి వారి పద్దులకు తహశీల్దారు జమచేయాలి.

| క్రమ సంఖ్య | జలాధారము | రేటు తరగతి రూ. | నీటి వినియోగ రూ. | డిస్ట్రిబ్యూటరీ కమిటీలు రూ. | ప్రాజెక్టు కమిటీలు రూ. | గ్రామ కమిటీలు రూ. | నీటి పంచాయితీలు పారుదల శాఖ రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1. | మేజరు ఇరిగేషన సోర్సులు | 200 | 50 | 20 | 20 | 10 | 100 |
| 2. | మీడియం ఇరిగేషన్ సోర్సులు | 200 | 60 | ... | 30 | 10 | 100 |
| 3. | మైనరు ఇరిగేషన సోర్సులు | 100 | 90 | ... | ... | 10 | ... |

# నీరు, భూమి మరియు చెట్ల చట్టము - 2002

ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల చట్టము 19-4-2002 నుండి రాష్ట్రము నందు అమలు చేయడమైనది.

ఈ చట్టము 3 ప్రకారము రాష్ట్ర రూల్సు 8, 9 మరియు 10 మేరకు జిల్లా, డివిజనల్ మరియు మండల అథారిటీలు (అధికార వర్గాలుగా) ఏర్పాటు గావించబడినవి. సభ్యులతో కూడిన పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటిపారుదల మంత్రి వర్యులు రాష్ట్ర స్థాయి అథారిటీ గాను, జిల్లా కలెక్టరు వారిని జిల్లా స్థాయి అథారిటీ గాను, రెవెన్యూ డివిజనల్ అధికారి / సబ్ కలెక్టరు వారిని డివిజనల్ స్థాయి అథారిటీ గాను మరియు మండల స్థాయి అథారిటీగా తహశీల్దారు పదవీ రీత్యా చైర్మన్లుగా అధికారములతో వ్యహరింపబడును.

# నీరు

**చట్టం - 8 (రూలు - 12) - బావుల నమోదు :**

ప్రతి బావి (అనగా భూగర్భ జలాన్ని ఉపరితలానికి తీయుటకై త్రవబడిన బావి, బోరు బావి. త్రవ్వకపు బావి, (డగ్ - కమ్ - వెల్), గొట్టపు బావి మరియు ఫిల్టర్ పాయింట్ యజమాని విధిగా ఫారం - 1 (1వ నమూనా)లో వివరములను తెలియజేయవలయును. నమోదుకాని బావిపై చట్ట రీత్యా చర్య గైకనబడును.

చట్ట 9 : కొన్ని ప్రాంతములుందు నీటిని నిలిపి తోడుట నిషేధించబడినది.

చట్టం 10 : (రూలు - 13, 14) బావులకు ఆమోదము లేదా అనుమతి :

ఎవరైనా ఒక వ్యక్తిగాని, సంస్థగానీ తమ స్థలములందు క్రొత్తగా ఏ విధమైన బావిని / బోరు త్రవ్వవలయునన్ను (అనగా బోరు బావి, బోరింగు లేకా క్రోత్తగా త్రవ్వబడు బావి లేదా ఉన్న బావిని లోతు చేయుట) క్రింద విషయములను పాటించవలయును.

నమూనా - 2: వ్యవసాయ మరియు త్రాగు నీటి బావిని త్రవ్వుకోనుటకు అర్జీ.

నమూనా - 3: వ్యవసాయ / త్రాగు నీటి బావిని త్రవ్వుకొనుటకు సంబంధిత అథారిటీచే అనుమతి పత్రం

నమూనా - 4: తిరస్కారపు ఉత్తర్వులు

నమూనా - 5: పరిశ్రమ / ఇతర ప్రయోజన నిమిత్తం క్రొత్త బావిని త్రవ్వుకొనుటకై అర్జీ.

నమూనా - 6: పరిశ్రమ / ఇతర ప్రయోజన నిమిత్తం క్రొత్త అనుమతి పత్రం

నమూనా - 6(ఎ): పరిశ్రమ / ఇతర ప్రయోజన నిమిత్తం క్రొత్త బావికి తిరస్కారపు ఉత్తర్వులు

**దరఖాస్తు ఫీజు (రుసుం) :** రూ. 100.00 అనుమతి కొరకు

ఏదేని వనరుకు విద్యుచ్ఛక్తి మోటార్‌ను అమర్చదలచిన ఎ.పి. ట్రాన్స్‌కో వారి పూర్వానుమతి పొందవలెను. త్రాగు నీటి వనరు ప్రాంతములో, ఆ వనరు చేతి పంపు లేక మామూలు బావి అయినచో దాని నుండి 200 మీటర్లు లేదా మోటారు కలిగియున్నయో 250 మీటర్లు దూరము లోపల ఎట్టి బావిని త్రవ్వరాదు. సందర్భానుసారంగా భూగర్భ జల శాఖ వారి నిబంధనలు వర్తించును. చట్టంలోని ఏ నిబంధనను ఉల్లంఘించినను బావిని మూసివేయవచ్చును. నీటి పరిరక్షణ, నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టవచ్చును.

పూర్తి చేసిన దరఖాస్తును సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి నుండి 2 దినములలో మండల అథారిటీ (తహశీల్దారు)కు చేరవలెను. డిసిగ్నేటెడ్ అధికారి సిఫార్సులపై దరఖాస్తు పరిష్కరింపబడును. ఇందులకు 15 దినములు. కానీ, అట్టి అనుమతి ఎల్లప్పుడూ, విహిత పరచబడునట్టి షరతులకు లోబడి యుండును. ఏక గవాక్ష (సింగిల్ విండో) పద్ధతిలో అర్జీలు పరిష్కరించవలయును.

రుసుములను (ఫీజులు) డి.డి. రూపేన సంబంధిత అధికారి వర్గపు ప్రధాన కార్యస్తానంలో చెల్లించే విధంగా ఆంధ్రప్రదేశ్ నీరు, భూవి, చెట్లు అధికార వర్గం నిధి (ఎ.ఇప.ఇ వాల్టా అథారిటీ ఫండ్) వుండాలి.

చట్ట 11: నీటిని అత్యధికంగా వినియోగించుకున్న ప్రాంతాలుగా ప్రకటింపబడినచోట బావిని త్రవ్వరాదు.

## రూలు - 15 : త్రాగు నీటికై బావిని స్వాధీనం చేసుకోవడం

స్థానిక ప్రజలకు త్రాగు నీరు సరఫరాకు అవసరమైనట్టి బావులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడానికి అధికార వర్గం (అథారిటీ), సాధారణ లేదా ప్రత్యేక ఉత్తర్వు క్రింద నియుక్తుడై అధికారి (డిసిగ్రేటెడ్ ఆఫీసర్)కి అధికారం కల్పించారు. నియుక్తుడైన అధికారి సదరు బావులను గుర్తించిన మీదట అభ్యర్థన కాలాన్ని 6 నెలలకు ఎక్కువగాకుండా నిర్దిష్ట పరుస్తూ బావి యజమానికి అభ్యర్థన ఉత్తర్వులివ్వాలి. సమీక్షానంతరం తగిన కారణాలతో అభ్యర్థన కాలాన్నిఇ 6 నెలలకు ఎక్కువగాకుండా పొడగించవచ్చును.

యజమాని సదరు ఆవిపై మాత్రమే వ్యవసాయము వలన జీవించుచున్న యెడల, జీవనోపాధి కోల్పోయినందులకు నష్టపరిహారమును సదరు బావి నుండి తీసుకొన్న నీటిలో గడచిన 3 సం॥లలో అదే సమయంలో యజమాని పండించిన పంటల ఆధారంగా వ్యవసాయ శాఖతో సంప్రదించి జిల్లా కలెక్టరు వారి నిర్ణయించిన మీదట చెల్లింపు జరుగును. అభ్యర్థన అందిన మీదట, బావి యజమాని తన సొంత త్రాగు నీటి వినియోగానికి తప్ప మిగతా ఏ విధమైన కార్యాలకు సదరు నీటిని వాడరాదు.

### చట్టము 27 : (రూలు 23) ఇసుక త్రవ్వకము :

ఇసుక త్రవ్వకము వలన భూగర్భ జల ప్రక్రియకు అవరోధం కలుగుతున్నవని ప్రకటించిన ప్రాంతములందు ఇసుక త్రవ్వకము, రవాణాను నిషేధింపబడినది.

సాగు నీరు లేదా త్రాగు నీరు సంబంధించి ఏదైనా భూగర్భ జలాలను బయటకు తీసే నిర్మాణములకు 500 మీటర్ల లోపల, ప్రవాహాలలో ఇసుక మేట మందం 2 మీ కంటే తక్కువ వున్న చోట ఇసుక త్రవ్వరాదు.

## చెట్లు

ఎవరేని యజమాని చెట్లను పడగొట్టవలెనన్న (నమూనా) ఫారం - 13 నందు వివరములు వ్రాసి దిగువ రుసుంతో నియుక్తుడైన అధికారికి అనుమతి కోసం దరఖాస్తు చేయాలి.

- పట్టణ నైవాసిక మరియు సంస్థాగత ప్రాంతములకు రూ. 50.00 లు
- పట్టణ వాణిజ్య ప్రాంతాలకు రూ. 100.00లు
- నియుక్త అధికారి లేదా తనచే అధికారమును పొందిన అధికారి సదరు దరఖాస్తు (ఫారం - 13)పై తనిఖీ మరియు విచారణ జరిపి అనుమతి లేదా నిరాకరణం ఫారం - 14 నందు యివ్వబడును.
- అనుమతి లేనిదే పడిపోయిన / పడగొట్టబడిన చెట్లు సామాగ్రిని రవాణా చేయరాదు.
- నియుక్త అధికారి దరఖాస్తు అందిన 15 రోజులలోపల పరిష్కరించవలెను.
- చెట్టును పడగొట్టవలెనన్న 30 దినములలోపల రెండు చెట్లను అదే స్థలములో గాని, లేదా అనువైన ప్రాంతములో గాని నాటవలెను.
- నియుక్త అధికారి నిర్ణయము మేరుకు పైన పేర్కొన్న ప్రమాణముల సూచించిన విధంగా ఏదేని ప్రాంగణములో గాని లేదా ఖాళీ స్థలములోగాని తక్కువ చెట్టున్నవన్ని భావించిన మరియు ప్రకృతి వైపరీత్యాల వల్ల పడిపోయిన లేదా

నాశనమైనను సదరు హక్కుదారులకు విన్నవించుకొనే సహేతుకమైన అవకాశాన్నిచ్చిన తరువాత ఆయన ఉత్తర్వు ద్వారా నిర్దిష్ఠపరచిన చెట్లను లేదా అదనపు చెట్లను నాటవలసిందిగా కోరవచ్చును.

- 90 రోజులలో యజమాని సదరు ఉత్తర్వు మేరకు నాటవలెను.
- సంస్థల ప్రాంగణంలో లభ్యంగా వున్న 30 శాతం బహిరంగ ప్రాంతంలో ప్రతి 10 చ.మీ.లకు 6 కంటే తక్కువ కాకుండా చెట్ల సాంద్రతతో చెట్ల పెంపకాన్ని చేపట్టాలి.

# సమాచార హక్కు చట్టం - 2005

ఈ చట్టం 21-06-2005 నుండి అమలులోనికి వచ్చినది. జమ్మూ & కాశ్మీరు రాష్ట్రం మినహా దేశమంతటికీ ఈ చట్టం వర్తిస్తుంది.

## * ప్రస్తావన :

ప్రతి ప్రభుత్వాధికార వర్గం పనితీరులో పారదర్శకతను, జవాబుదారి తనాన్ని పెంపొందించడానికి వీలుగా, ప్రభుత్వ అధికారుల నియంత్రణ క్రింద గల సమాచారాన్ని పొందడానికి రూపొందించిన సమాచార హక్కుకు సంబంధించిన ఆచరణీయ పరిపాలనా క్రమాన్ని పౌరులకు వివరించడం.

కేంద్ర సమాచార కమీషనును, రాష్ట్ర సమాచార కమీషనును ఏర్పాటు చేసేందుకు, అందుకు సంబంధించిన విషయాలకు కార్యక్రమాలు వీలు కల్పించిడం జరిగింది.

## * "సమాచారం"

"సమాచారం" అనగా రికార్డులు, పత్రాలు, మెమోలు, ఇ-మెయిల్స్ అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్స్, ఉత్తర్వులు, లాగ్ బుక్కు, కాంట్రాక్టుకు, నివేదికలు, పేపర్లు, శాంపిల్స్, మోడల్స్, డేటా సహా ఎలక్ట్రానిక్ రూపంతో పాటు ఏ రూపంలోనైనా ఉన్న సమాచారం. అమలులో ఉన్న మరే చట్ట ప్రకారమైన, ప్రభుత్వ యంత్రాంగం సంపాదించదగిన ఏ ప్రైవేటు సంస్థకు సంబంధించిన సమాచారమైన ఈ చట్ట ప్రకారం సమాచారమే.

## * "రికార్డు"

"రికార్డు" అనగా ఏదైనా పత్రం వ్రాత ప్రతి ఫైలు, ఏదైనా మైక్రో ఫిల్మ్, మైక్రోఫిష్ (ఫైలు చేయడానికి వీలైన మైక్రో ఫిల్మ్), పత్రం ఫాక్సిమిషన్ ప్రతి, అలాంటి మైక్రో ఫిల్ముల నుంచి తీసిన చిత్రం లేక చిత్రాలు (అదే సైజులోగాని, పెద్దవిగా చేసిగానీ), కంప్యూటర్ లేదా మరేదైనా పరికరము ద్వారా ఉత్పత్తి అయ్యే సామాచర సంపత్తి.

## * చట్టపరిధిలోనియికి వచ్చునవి :

అన్ని అధికార యంత్రాంగాలు ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన, నిర్దిష్టమైన కొన్ని ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ, ఆ సంస్థలు ప్రభుత్వానికి అందించిన సమాచారం మాత్రం ఈ చట్టం పరిధిలోకి రావు.

## * అధికార యంత్రాంగం - విధులు :

ప్రభుత్వ సంస్థకు సంబంధించి రికార్డులన్నిటిని కాటలాగ్ - ఇండెక్స్ చేసి, కంప్యూటరైజ్ చేసి, అన్ని ప్రదేశాలలో లభించే రీతిలో నెట్‌వర్కు ద్వారా అనుసంధానము చేయాలి.

సంస్థ వివరాలు, అమలు పరుస్తున్న కార్యక్రమాలు, నిర్వహిస్తున్న విధులు, ఉద్యోగుల అధికారాలు – బాధ్యతలు, నిర్ణయాలు తీసుకునే విధానం, పర్యవేక్షణ జవాబుదారీ మార్గాలు, విధుల నిర్వహణలో అమలులో వున్న నియమ నిబంధనలు బహిర్గతం చేయాలి.

*** పౌరునకు సంక్రమించే హక్కులు :**

ఎటువంటి సమాచారమైన పౌరుడు పొందగలిగే హక్కు

- పనులనూ, పత్రాలనూ, రికార్డులనూ, తనిఖీ చేసే హక్కు
- పత్రాలు, రికార్డులలో వున్న సమాచారాన్ని ఎత్తి రాసుకోవడం, వాటి నఖళ్ళు సర్టిఫైడ్ కాపీలు పొందే హక్కు
- ప్రింటౌట్లు, సి.డి.లు, డిస్క్‌లు, ఫ్లాపీలు, వీడియో క్యాసెట్ల రూపంలో లేక మరే విధమైన ఎలక్ట్రానిక్ రూపంలో సమాచారం పొందే హక్కు.

*** సమాచారం కోసం దరఖాస్తు చేయు విధానం :**

ఈ చట్టం కింద సమాచారాన్ని కోరదలుచుకున్నవారు ఆంగ్ల భాషలో లేక హిందీలో లేక స్థానిక అధికార భాషలో రాత పూర్తకముగా లేక ఎలక్ట్రానిక్ రూపంలో నిర్ణీత రుసుముతో పాటు తమ అభ్యర్థనను దాఖలు చేయాలి.

- సమాచారం కోరుతున్న దరఖాస్తుదారు ఎవరైనా అందుకు గల కారణం ఏమిటో వివరించాల్సిన అవసరము లేదు. తనకు కబురు చేసేందుకు అవసరమైన మినహా ఎలాంటి వ్యక్తి గత వివరాలు కూడా సమర్పించాల్సిన పనిలేదు.

*** రుసుము చెల్లించవలసిన విధానం :**

సమాచారం కోసం దరఖాస్తు చేసినప్పుడు దానితో పాటు నిర్ణీత రుసుము చెల్లించాలి. దరఖాస్తు పాటు రుసుం కింద నగదు గానీ, డి.డి.గానీ, బ్యాంకర్స్ చెక్ గాని అందజేయవచ్చును. రాష్ట్రం పరిధిలో సమాచారం పొందేందుకు చెలించాల్సిన రుసుము వివరాలు

- గ్రామ స్థాయిలో రుసుము లేదు
- మండల స్థాయిలో 5 రూపాయలు
- ఆపై స్థాయిలో 10 రూపాయలు
- ప్రచురణలు, ముద్రణలు, ప్రతులు, మ్యాపులు, పాన్లులు, ఫ్లాపీలు, సీడీలు, శాంపిల్స్, మాడల్స్ ఇతరత్రా రూపంలో ఉన్న ఏసమాచారమైనా కోరినప్పుడు దానికి నిర్ణయించిన ధర చెల్లించాలి.

*** నిర్ణీత ధరలేని సందర్భంలో ...**

- ఎ–4 లేక ఎ–3 సైజు ప్రతికి పేజికి 2 రూపాయలు
- అంతకన్నా పెద్ద సైజు ప్రతి అయనప్పుడు ఆ కాగితం ధర
- 1.44, ఎం.బి. సైజు ఫ్లాపీకి 50 రూపాయలు
- 700 ఎం.బి. సైజు సిడికి 100 రూపాయలు
- డి.వి.డి. కి 200 రూపాయలు

- శాంపిళ్ళకు అసలు ఖర్చు
- రికార్డుల తనఖీకి మొదటి గం॥కు రుసుము లేదు. ఆపై ప్రతి 15 నిమిషాలకు 5 రూపాయలు
- పోస్టులో సమాచారం పంపాల్సి వచ్చినప్పుడు అసలు రుసుముకు అదనంగా పోస్టేజి ఛార్జీలు చెల్లించాలి.

**⁎ పౌర సమాచార అధికారి విధులు :**

▲ సమాచారం కోసం వచ్చిన ప్రతి అభ్యర్థననూ పౌర సమాచార అధికారులు పరిశీలించాలి. సమాచరం కోరుతున్న పౌరులుకు సహేతుకమైన సహాయం అందించాలి.

▲ పౌర సమాచార అధికారి సమాచారం కోరిన వ్యక్తికి వీలైనంత త్వరగా లేదా 30 రోజుల్లో సమాచారం విధిగా అందించాలి. లేదా చట్టంలోని సెక్షన్ 8 లేదా 9 ప్రకారం నిరాకరించిన విషయాన్నైనా తెలియజేయాలి.

▲ ఒకవేళ సమాచారం నిరాకరించినట్లయితే ఆ విషయాన్ని దరఖాస్తుదారుడికి తెలియజేసి, దానికి కారణాలు పేర్కొనాలి. అదే విధంగా ఈ నిర్ణయంపై అప్పీలు చేసుకునే గడువు, ఎవరికి అప్పీలు చేయాలో వివరంగా తెలియజేయాలి.

**⁎ కోర్టుల పరిధి**

ఈ చట్టం కింద వెలవడిన నిర్ణయాలపై దావాలను దరఖాస్తులను స్వీకరించే అధికారం సివిల్ కోర్టులకు లేదు.

# మెజిస్టీరియల్ విధులు, అధికారాలు మెజిస్ట్రేటు విధులు

⁎ సిఆర్.పి.సిలోని క్రింది సెక్షన్లలో మెజిస్టీరియల్ అధికారాలు అనగా రెవెన్యూ శాఖలోని తహాశీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా రెవెన్యూ అధికారులు, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటులు, జాయింట్ కలెక్టర్లు మరియు జిల్లా కలెక్టర్ తమ మెజిస్ట్రీరియల్ విధులు నిర్వహిస్తారు.

◆ సిఆర్.పి.సి సెక్షన్ -6 : కోర్టుల రకాలు, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటులు.

◆ సెక్షన్ 20 : పరిపాలనా పూర్వక పర్యవేక్షన.

◆ సెక్షన్ 21 : స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటు

◆ సెక్షన్ 22 : ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ పరిధి.

◆ సెక్షన్ 23 : సబార్డినేషన్.

◆ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటులలో ఎలాంటి క్లాసులులేవు.

**మెజిస్ట్రేటుల అధికారాలు**

- సి.ఆర్.పి.సి సెక్షన్ –44 ప్రకారం : అరెస్టు చేయు అధికారం (పరిమితులకు లోబడి).
- సెక్షన్ –61 ప్రకారం : తప్పనిసరిగా హాజరుపర్చుటకు ఆదేశం.
- సెక్షన్ –91 ప్రకారం : తప్పనిసరిగా డాక్యుమెంట్లను సమర్పించుటకు ఆదేశం.
- సెక్షన్ –107–110 ప్రకారం : సెక్యూరిటీ డిమాండ్ అధికారము
- సెక్షన్ –129 ప్రకారం : అన్‌లాఫుల్ అసెంబ్లీ చెదురగొట్టుటకు సివిల్ ఫోర్సు వాడటం.
- సెక్షన్ –130 ప్రకారం : అన్‌లాఫుల్ అసెంబ్లీ చెదురగొట్టుటకు ఆర్మడ్ ఫోర్సు వాడటం.
- సెక్షన్ –133 ప్రకారం : న్యూసెన్సునె తొలగించు అధికారం
- సెక్షన్ –144 ప్రకారం : అత్యవసరంగా ప్రమాదకరంగా పరిణమించె న్యూసెన్సుల నిరోధించే అధికారం.
- సెక్షన్ –145 ప్రకారం : భూమి లేదా నీరు వివాదాలు కారణంగా శాంతి భద్రతల విఘాతం పరిస్థితుల్లో తగు ఉత్తర్వులు జారీ చేయు అధికారం.
- సెక్షన్ –146 ప్రకారం : సబ్జెక్టు అటాచ్‌మెంట్ అధికారం.
- సెక్షన్ –147 ప్రకారం : భూమి లేదా నీరు వినియోగ హక్కుల వివాదం.
- సెక్షన్ –79 ప్రకారం : వారెంటుల ఎండార్స్‌మెంట్ అధికారం.
- సెక్షన్ –167 ప్రకారం : వారం రోజులో మించకుండా రిమాండుకు పంపే అధికారం.
- సెక్షన్ –174(1) ప్రకారం : ఇంక్వెస్ట్‌ల నిర్వహణ.
- సెక్షన్ –176 ప్రకారం : మరణకారన విచారణ.
- సెక్షన్ –297 ప్రకారం : ఇతర కోర్టులకు సమర్పించే అఫిడవిట్‌ల అటిస్టేషన్ అధికారం.
- సెక్షన్ –444 ప్రకారం : ష్యూరిటీల విడుదల.
- సెక్షన్ –32 ప్రకారం : ఇండియన్ ఎవిడెన్స్ ఆక్టు ప్రకారం : మరణవాంగ్మూల రికార్డింగ్ అధికారం.
- సెక్షన్ –146 ప్రకారం :

## మెజిస్ట్రీరియల్ సెక్షన్లు నిర్వహించాల్సిన రిజిస్టర్లు

- క్రైమ్ నెం. : 6 ప్రకారం : సెక్షన్ 107 మొ॥ వాటిలో ఎం.ఇ నంబర్ అలాట్ చేసే రిజిస్టర్
- క్రైమ్ నెం. : 11 ప్రకారం : డాకెట్ ట్రూ కాపీ డైరీ
- క్రైమ్ నెం. : 12 ప్రకారం : కోర్టు ఫీజు, ప్రాసెస్ ఫీజు రిజిస్టర్
- క్రైమ్ నెం. : 12-ఎ ప్రకారం : ప్రాసెస్ రిజిస్టర్
- క్రైమ్ నెం. : 13-ఎ ప్రకారం : తీర్పుల రిజిస్టర్

## ఉద్యోగ ప్రవర్తనా నియమావళి ముఖ్యాంశాలు

- 1964 సం॥ జి.ఓ. సంఖ్య 468 తేది : 17-04-1964న రూపొందించడబి, మార్పులకు గురవుతూ ఉంది.
- ఇందులో మొత్తం 29 నిబంధనలు ఉన్నాయి.
- నిబంధన - 3 ప్రకారం ప్రభుత్వోద్యోగికి తగని పనుల గూర్చి.
- నిబంధన - 4, 5 ప్రకారం సమ్మెలు, ప్రదర్శనలు గూర్చి తెలుపుతుంది.
- నిబంధన - 6 ప్రకారం బహుమతులు, సన్మానాల నిబంధనలు
- నిబంధన - 9 ప్రకారం ఈతి ముఖ్యము దీని ప్రకారం ప్రతీ ఉద్యోగి ప్రతీ సం॥రం డిసెంబర్‌లో ఆ సం॥లో సంపాదించిన స్థిర, చర ఆస్తుల వివరాలు (అనుబంధం - 1 మరియూ అనుబంధం - 2) తప్పనిసరిగా సమర్పించాలి. ప్రస్తుతం రూ. 1 లక్ష వరకు విలువైన చరాస్థి పొందుటకు అనుమతి అక్కరలేదు.
- నిబంధన - 25 ప్రకారం : బహువివాహాలు నిషేధం (ప్రభుత్వ అనుమతిలేదు)

*"ఏ ప్రభుత్వ విశ్వసనీయతైనా, ఆ ప్రభుత్వంలోని*
*ఉద్యోగల విశ్వసనీయతపైనే ఆధారపడుతుంది"*

# తెలంగాణ ప్రభుత్వం

## సంక్షిప్తి

షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ – భూమి కొనుగోలు పథకం – "భూమి లేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాల"కు చెందిన మహిళలకు 3.00 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి కేటాయించడం – ఉత్తరువులు – జారీ చేయడమయింది.

---

## షెడ్యూల్డు కులాల అభివృద్ధి (ఎస్.సి.పి) శాఖ

**జి.ఓ.ఎం.ఎస్. నెం. 1** తేది : 26.07.14

క్రింది వాటిని చూడండి.

1) 02.07.2013 తేదీ గల సాంఘిక సంక్షేమ (ఎస్‌సిపి – 2) శాఖ, జీ.ఓ.ఎం. నెం. 59.

2) హైద్రాబాదులోని టిజిఎస్‌సిసిఎఫ్‌సి లిమిటెడ్ విసి & ఎండి నుండి అందిన 12.07.2014 తేదీ లేఖ నెం. ఎన్‌ఎస్‌ఎఫ్ – 1/2689/ ఎపిఎస్‌సి/2011.

3) ఎస్‌సి ఉప ప్రణాళిక క్రింద భూమి కొనుగోలు పథకం కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టరు నుండి అందిన సూచనలు.

4) తెలంగాణ ప్రభుత్వ యొక్క ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి అందిన 21.07.2014 తేదీ నాటి మండల తీర్మానం నెం. 33/2014.

• • •

**ఉత్తరువు :**

1. 24.06.2014 తేదీన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో భూమి కొనుగోలు పథకం అమలును ప్రభుతవం సమీక్షించి, భూమి కొనుగోలు పథకాన్ని ప్రభుత్వ ప్రతిస్టాత్మక కార్యక్రమంగా ప్రకటిస్తూ, పథకాన్ని మెరుగ్గా అమలు పరచడానికి కొన్ని సూచనలను జారీ చేసింది.

2. షెడ్యూల్డు కులాలు చరిత్రలో నిరాదరణకు గురైన గ్రూపులకు చెందిన ప్రజలుగా భారత రాజ్యాంగంలో గుర్తింపు పొందారు. వీరు తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15.44 శాతం వరకు వున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం కుటుంబాల సంఖ్య దాదాపు 11.92 లక్షలు. వీరిలో 9.2 లక్ష కుటుంబాలు గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తుండగా, మిగిలిన వారు పాక్షిక పట్టణాలలోను, పట్టణాలలోనూ నివశిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్నట్టి అనేక మంది షెడ్యూల్డు కులాల వారు వ్యవసాయ కూలీలుగా జీవనాన్ని కొనసాగించడమే కాకుండా, రాష్ట్రంలో కుటుబానిసలుగా ఉన్నారు.

3. షెడ్యూల్డు కులాలు సామాజిక అసమానతలను, అంటరానితనంతో బాధపడుతున్న వాస్తవాన్ని పరిగణనలోనికి తీసుకుంటూ, వారికి జీవితంలో సాధికారతను, గౌవంగా జీవించే హామీని కల్పించే ఉద్దేశంతో, తెలంగాణ ప్రభత్వం "భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాల" కోసం భూమి కొనుగోలు ఉద్దేశించింది.

4. ప్రభత్వం ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, క్రింది ఉత్తరువులను ఇందుమూలంగా జారీ చేస్తున్నది.

## భూమి కొనుగోలు పథకం :

తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల ప్రజలలో అనేక మంది వారి రోజువారి జీవనోపాధి కోసం వ్యవసాయం, ఇతర అనుబంధ రంగాల (ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పశు సంవర్ధన మొదలైనవి) పై ఆధారపడుతున్నందున, భూమిలేని నిరుపేద ఎస్సీ కుటుంబాలకు 2014-15 ఆర్థిక సం॥లో ఎస్సీఎస్‌సి క్రింద వార్షిక కార్యాచరణ ప్రణాళిక కోసం భూమి కొనుగోలుపై ముఖ్యంగా దృష్టి సారించడమవుతుంది.

(ఏ) భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాలు - షెడ్యూల్డు కులాల భూమిలేని కుటుంబాలకు 3 ఎకరాల వరకు భూమిని ఇవ్వడమవుతుంది. దళిత వ్యవసాయ ఆధారిత కటుంబాలలో, పూర్తి భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు చెందిన కుటుంబాలకు ప్రాధాన్యతను ఇవ్వడమవుతుంది. నిరుపేదలు (పిఓపి), భూమిలేని లబ్దిదారులను వీలైనంతవరకు మొదటి దశలో పథకాన్ని వర్తింప చేయాలి. 1/2, 1.00, 2.00 ఎకరాలు వంటి తక్కువ భూమి వున్న ఇతర నిరుపేద ఎస్సీ లబ్దిదాలకు ప్రతి ఒక్కరిని 3.00 ఎకరాల భూమికి యజమానులను చేయడం కోసం మిగిలిన విస్తీర్ణం భూమిని తదుపరి దశలలో సమకూర్చాలి.

(బి) ఇచ్చిన భూమి ఒకే ప్రాంతంలో ఉండాలి, గ్రామంలో చెదురుమదురుగా ఉండరాదు.

(సి) గతంలోనూ, భవిష్యత్తులోనూ ఈ పథకం క్రింద కొనుగోలు చేసిన అన్ని భూములకు ఈ పథకం వర్తిస్తుంది. అంతేకాక అసైన్డ్ భూములు, ప్రభుత్వం కేటాయించిన భూములు, కేటాయించిన మిగులు భూములు, షెడ్యూల్డు కులాలు లబ్దిదారులచే వాసత్వంగా వచ్చిన భూములు మొదలైన వాటితోపాటు షెడ్యూల్డు కులాల లబ్దిదారుల స్వాధీనంలో, సాగు క్రింత వున్న భూములన్నీ అభివృద్ధి కోసం అర్హత కలిగి ఉంటాయి.

(డి) జిల్లా కలెక్టర్లు, భూమి రికార్డులన్నింటిని తనిఖీ చేయడం ద్వారా భూమిలేని షెడ్యూల్డు కులాలు చెందిన కుటుంబాలను గుర్తించి, ఎస్ఇఆరపి సర్వే డేటా ప్రకారం వారిలో నిరుపేదలను గుర్తించి, వారిని అర్ములుగా ప్రకటించి, ఖరారు చేస్తారు.

(ఇ) పై పథకంలో, జిల్లా పాలనా యంత్రాంగం ద్వారా ఎస్‌సి కుటుంబంలోని మహిళలకు పట్టా ఇవ్వడం జరుగుతుంది.

(ఎఫ్) మొత్తం రిజిస్ట్రేషన్ రుసుము, స్టాంపు సుంకం ఇతర అనుషంగిక వ్యయాలను ప్రభుత్వమే భరిస్తుంది.

(జి) భూమి అభివృద్ధి, మొక్కల పెంపకం, వ్యవసాయ పరికరాల కోసం నిధులను సమకూర్యండంతో పాటుగా ఒక పంట సం॥రం కోసం సాగునీటి సౌకర్యాలు, డ్రిప్ సౌకర్యాలు, విత్తనాలు, సాగు వ్యయం, ఎరువులు, క్రిమి సంహారకాలు, దున్నటం, సూక్ష్మ సేద్యం, విద్యుత్ సౌకర్యాలు, పంపు సెట్లు, మొదలైనవాటిని సమకూర్చటం కోసం ఒక సమగ్ర ప్యాకేజిని ఉద్దేశించడమవుతుంది. సాగు వ్యయం మున్నగువాటి ఖర్చుల నిమిత్తం మొత్తాలను నేరుగా లబ్దిదారు ఖాతాలో బదిలీ చేయడమవుతుంది.

5) భూ కొనుగోలు పథకం అమలుపై సవివరమైన మార్గదర్శకాలను, కార్య విధానాలను విడిగా జారీ చేయడమవుతుంది.

6) 26.07.2014 తేదీగల యు.ఓ.నె. 866/52/ఎ1/ఎబిఎస్-3/2014 ద్వారా ఆర్థిక (ఇబిఎస్-3) శాఖ ఆమోదంతో ఈ ఉత్తరువును జారీ చేయడమవుతుంది.

7) ఈ ఉత్తరువు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెబ్‌సైట్ డబ్ల్యూ. డబ్ల్యూ.డబ్ల్యూ.జిఓఆర్.తెలంగాణ.జిఓవి.ఐఎల్‌లో లభ్యంగా ఉంది.

(తెలంగాణ రాష్ట్ర గవర్నరు గారి ఉత్తరువు క్రింద, వారి పేరిట)

**డా॥ టి. రాధ**

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (ఎఫ్ఎసి)

# మరణ వాంగ్మూలము (డైయింగ్ డిక్లరేషన్)

శ్రీ/శ్రీమతి ............................................................................ గారి

మరణ వాంగ్మూలము ..................................................................... గారిచే నమోదు చేయబడినది (పేరు / హోదా) : ...........................................................................రోజున (తేదీ): ........................................న ..................................................................................................గారి అభ్యర్థన మేరకు (పేరు మరియు అభ్యర్థించిన పోలీసు అధికారి హోదా) వారి అభ్యర్థన లేక సంఖ్యం ............................................................................................ తేదీ ననుసరించి రికార్డు చేయువాంగ్మూలము :

డిక్లరెంట్ పేరు : ...................................................................

తండ్రి/భర్త పేరు: ......................................................................

వయస్సు: ........................., వృత్తి : ............................. మతం : .............................

చిరునామా : : ..................................................

ప్రశ్న : 1 : నేను అడిగే ప్రశ్నలను అర్థం చేసుకోని సమాధానం ఇవ్వడానికి మీరు పూర్తి స్పృహలో మరియు సంసిద్ధంగా ఉన్నారా?

ప్రశ్న : 2 : మీరు మాట్లాడగలిగే స్థితిలో ఉన్నారా?

ప్రశ్న : 3 : ప్రస్తుతం మేరెక్కడున్నారో మీరు గుర్తించగలరా?

ప్రశ్న : 4 : మిమ్మల్ని ఇక్కడకు ఎవరు, ఎప్పుడు, ఎలా తీసుకవచ్చారు?

ప్రశ్న : 5: మీరు దాడి చేసిన వారిని గుర్తించగలరా?

ప్రశ్న : 6 : మీ మీద దాడి జరిగినప్పుడు అక్కడ ఇంకా ఎవరెవరు ఉన్నారు? వారెలా ప్రవర్తించారు?

ప్రశ్న : 7 : వీలైతే మీరు వారి పేర్లు, చిరనామా చెప్పగలరా?

ప్రశ్న : 8 : మీరు వారిని ఎలా గుర్తించగలరు?

ప్రశ్న : 9 : మీరు ఎలా గాయపడినారు? ఏ పద్ధతిలో?

ప్రశ్న : 10 : ఏ రకమైన ఆయుధాలు ఉపయోగించినారు? వాటి స్వభావము మరియు పరిమాణం (సైజు) చెప్పగలరా?

ప్రశ్న : 11 : దాడికి ఎక్కడ జరిగింది (ప్రదేశము)?

ప్రశ్న : 12 : మీ శరీరంపై గల గాయాలను గుర్తించగలిగే పరిస్థితులో మీరు ఉన్నారా?

ప్రశ్న : 13 : దాడికి గల కారణం ఏమిటి?

ప్రశ్న : 14 : సంఘటన గూర్చి ఇంకా ఏమైనా చెప్పలనుకుంటున్నారా?

**సంతము లేదా ఎడమచేతి**

**వేలుముద్ర (డిక్లరేంట్ యొక్క)**

- ◆ ఒకవేళ డిక్లరేంట్ స్పృహలో లేకుండా మాట్లాడలేని స్థితిలో వున్నా స్టేట్ మెంట్ రికార్డు చేయరాదు. ఈ మేరకు ఒక నోట్ వ్రాయవలెను.
- ◆ డిక్లరేషన్‌తో పాటు కొన్ని రకాలైన సర్టిఫికెట్లను రికార్డింగ్ అధికారి పూరించి, సంతకం చేయాలి.

# శవ పరీక్ష నమూనా (INQUESTFORM)

## ఫాం-78, ఉత్తర్వు 635 (1)

## తెలంగాణ రాష్ట్ర పోలీస్

జిల్లా : సర్కిల్ స్టేషన్ : స్టేషన్ :

సెక్షన్ 174, పరిశోధన నివేదికను అనుసరించి, ........................................ వద్ద ............................ ............................ తేదీన మరణించిన వ్యక్తి యొక్క శవముపై జరుపు విమర్శనా రిపోర్టు :

1) ఈ నివేదికను తయారు చేయుటకు క్రింది ప్రశ్నలకు జాగ్రత్తగా సమాధానాలు ఇవ్వాలి.

2) సమాధానము అవసరం లేని చోట లేదు, సమాధానం వ్రాయాలి.

3) 19 నుండి 25 వరకు గల ప్రశ్నలు రైల్వే పోలీసుకు సంబంధించినవి.

4) అవసరమైన చోట కేసు డైరీ ఫారములు వాడుకొనవచ్చును.

### ప్రశ్నలు

1) పంచుల వివరములు (పేరు, వయస్సు, కులం, వృత్తి, నివాసం మొ॥నవి).

2) మరణించినవారి వివరములు (పేరు, లింగము, కులం, తండ్రిపేరు, నివాసము).

3) మరణించి యుండగా మొదట చూసినవారెవరు? ఎప్పుడు? ఎక్కడ?

4) బ్రతికి యుండగా చివరగా చూసినవారెవరు? ఎక్కడ? ఎప్పుడు? మరియు ఎవరితో కలిసి యుండగా?

5) ఎత్తు, రంగు, మరియు వివరణాత్మక చిహ్నాలు.

6) వివాహితులా? అవివాహితులా? ఒక మరణించిన వ్యక్తి స్త్రీ అయినచో, ఆమె భర్తకు ఈమె ఒకతే భార్యయా?

7) శవము యొక్క స్థితి : ఏమైనా గాయాలు కలవా? వివరములు మరియు శవముపై గల ఆభరణముల వివరములు :

8) శవము ఉన్న ప్రదేశము యొక్క క్షుణ్ణమైన వివరములు. ఒక వేళ నీటిలో ఉన్నట్లయితే, వావిలో వుంటే ...

ఎ) బావి పబ్లిక్‌దా? ప్రైవేట్‌దా? ప్రైవేట్‌ది అయితే ఎవరికి సంబంధించినది?

బి) పబ్లిక్ రోడ్డు లేదా బాటకు ప్రక్కన కలదా?

సి) రక్షణ గోడ కట్టబడి యున్నదా?

9) కనిపించు మరణ కారణము ?

10) ఒక వేళ హింస అయినచో, ఏ ఆయుధాముతో జరిగినట్లు కనబడుతున్నది?

11) ఎ) అనుమానితులు ఎవరైనా కలరా? ఎవరు? ఎందుకు.

బి) మరణించినవారికి ఏ కంపెనీనైనా భీమా కలదా?

12) మృతదేహము మైద్య పరీక్షకు పంపబడకపోయినట్లుయితే, కారణం?

13) ఒక వేళ మృదదేహము వైద్య పరీక్షకు పంపబడిన ఎడల ఎందుకొరకు? ఎవరి ఉత్తర్వుల ద్వారా? ఎవరి వెంట (పంపిన కానిస్టేబుల్ వివరాలు) మరియు పంపబడిన సమయము)

14) ఎవరి ఉత్తర్వుల ద్వారా శవము దహనము లేదా ఖననము చేయబడినది?

15) మరణ కారణము మరియు విధమూపై పంచుల అభిప్రాయము.

16) పై అభిప్రాయము వెలిబుచ్చిన పంచుల సంతకములు.

17) సంతకం (పూర్తి పేరు, హోదాతో).

18) ఎ) ఒక వేళ మరణించినవారి వివరములు తెలియని ఎడల అవి కనుగోనుటకు చేసిన ప్రయత్నములేవి?

బి) వేలు ముద్రలు స్వీకరించి, ఫింగర్ ప్రింట్ బ్యూరోకి పంపబడినవా?

19) మొదటగా చూసినప్పుడు శవము వెచ్చగా నున్నదా? చల్లగా నున్నదా?

20) స్థితిని బట్టి శవము లాగినట్టుగా కనబడుతున్నదా?

21) అనుమానాస్పదము ఉన్న ఇంజన్లను, క్యారేజీలను పరీక్షించినారా? ఎవరు పరీక్షించినారు? ఫలితమేమిటి?

22) మృతుడి ఆక్సిడెంట్‌కు గురైన పరిస్థితులు.

23) శరీరముపై నుండి ఏదైనా ప్రత్యేక రైలు ప్రయాణించనదా? కారణము.

24) అనుమానాస్పద రైలు డ్రైవర్ మరుయు ఫైర్‌మన్‌ల స్టేట్‌మెంట్లు రికార్డు చేసినారా?

25) అనుమానాస్పద మృతికి ఏమైనా కుట్ర జరిగింది?

26) పరిశోధనకు పట్టిన సమయం.

ప్రారంభించిన సమయం : ............................... గం॥ ని॥ల నుండి

ముగించిన సమయం : .......................... గం॥ ని॥ల వరకు

# ఎన్నికల సంబంధ విధులు

- రెవెన్యూ శాఖలోని గ్రామ పరిపాలనాధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్, తహశీల్దార్, డిప్యూటీ కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ ఎన్నికల సంబంధ విధులు నిర్వహిస్తారు.
- ప్రజాప్రాతినిధ్య చట్టం, ఓటర్ల నమోదు నియమావళి రిటర్నింగ్ అధికారి విధులు న్నికల విధులకు సంబంధించిన ముఖ్య చట్టాలు.
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు.
- ఆర్డీవోలు ఓటర్ల రిజిస్ట్రేషన్ అధికారులుగా వుంటారు.
- తహశీల్దార్లు సహాయాధియకారులుగా వుంటారు.
- వి.ఆర్.ఓలు 'డిజిగ్నేటడ్' అధికారులుగా వ్యవహరిస్తాడు.
- ఎన్నికల సంబంధ విధులలో ముఖ్య ఘట్టాలు :

**ఎ) ఓటర్ల జాబితాల తయారీ :**

1. ప్రస్తుతం ఫోటోతో కూడిన జాబితాల తయారీ.
2. ప్రతీ సంవత్సరం సాధారంగా నవంబర్, డిసెంబర్లలో సవరణ.
3. క్లెయివమ్ (ఫాం-6), ఆక్షేపణలను స్వీకరణ, విచారణ, గ్రామ సభల నిర్వహణ, ముసాయిదాల ప్రచురణ, అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం, అంతిమ ప్రచురణ.
4. జాబితానసరించి ఫోటో గుర్తింపు కార్డుల జారీ.

### ప్రధాన ఎన్నికలు విధులు :

- ఎన్నికలు కమీషన్ల ఆదేశాలకనుగుణంగా, నోటిఫికేషన్ ప్రచురణ.
- నామినేషన్ల ప్రక్రియ.
- పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రవర్తనా నియమావళి.
- ఎన్నికల వ్యయ పరిశీలన.
- ఎన్నికల ఏర్పాట్లు, శిక్షణా కార్యక్రమాలు, సామాగ్రి సమకూర్చుకోవడం, ఇ.వి.ఎం.లం సన్నద్ధం.
- కమ్యూనికేషన్ ప్లాన్ తయారీ, శాంతి భద్రతలు, బందోబస్తు ఏర్పాట్లు.
- ఎన్నికల నిర్వహణ.
- కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాల ఏర్పాటు.
- సిబ్బంది శిక్షణ.
- కౌంటింగ్ నిర్వహణ, ఫలితాల వెల్లడి.
- నివేదికల సమర్పణ.

### ఎన్నికల తదనంతర విధులు :

- రికార్డులను భద్రపర్చుట
- ఎన్నికల వ్యయం వివరాల / బిల్లుల సమర్పణ
- ఎన్నికలు అప్పీళ్లను, కోర్టు కేసులను పరిశీలించుట.

**ముఖ్య గమనిక :** ఎన్నికలకు సంబంధించిన ఏ పనియైనా, ఎన్నికల కమీషన్ల ఆదేశాల ఏరకు, తూ.చ. తప్పక పాటించాలి.

## సమీకృత గ్రామ లెక్కలు

- ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందు ఆంధ్ర ప్రాంతంలో 38 గ్రామ లెక్కలు, తెయకలంగాణ ప్రాంతంలో 39 గ్రామ లెక్కలు వుండేవి.
- అవి వరుసగా 1979లో 23కు, 1976లో 22కు తగ్గించడమైనది.
- జి.ఓ. సంఖ్య 734 మరియు 1070ల ప్రకారం తెలంగాణ ప్రాంతంలోని పహాణి, (లెక్క నంబరు - 5) ఆంధ్రప్రాంతంలోని అడంగల్ (లెక్క నం - 2)ను ఏకీకృతం చేశారు.
- నిపుణుల సంఘం సిఫార్సుల ప్రకారం జి.ఓ. సంఖ్య 265 తేదీ : 10-03-1992 ప్రకారం ఏకీకృత గ్రామ లెక్కలను రూపొందించారు.
- కొత్తగా రూపించిన గ్రామ లెక్కలు 01-07-1992 అనగా 1402 ఫస్లీ ప్రారంభం నుండి అమలులో కొచ్చినవి. అవి :
- గ్రామ లెక్క సంఖ్య - 1 : శాశ్వత రిజిస్టర్

(ఇందులో 20 కాలమ్‌లు కలవు)

- గ్రామ లెక్క సంఖ్య - 2 : ఆధీనపు మార్పులను కనపరచే రిజిస్టర్
(ఇందులో 12 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 3 : అండగల్ లేదా పహాణి పత్రిక
(ఇందులో 31 కాలమ్ కలవు )
- గ్రామ లెక్క సంఖ్య - 3(ఎ) : నెలసరి సాగు మరియు దిగుబడి అంచనా లెక్క
(ఇందులో 14 కాలమ్ కలవు )
- గ్రామ లెక్క సంఖ్య - 4 : భూకమతం మరియు భూమి శిస్తు డిమాండ్ రిజిస్టర్
(ఇందులో 32 కాలమ్‌లు కలవు కానీ ప్రస్తుతం 22 కాలమ్‌లు మాత్రమే నింపడం జరుగుతుంది.
- గ్రామ లెక్క సంఖ్య - 4-ఎ : నీటి తీరువా ఛార్జీలను తెలియజేయు పట్టీ
(ఇందులో 17 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 4-బి : శిస్తు మాఫీ పట్టీక
(ఇందులో 13 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 4-సి : ప్రభుత్వ భూములలోని ఆక్రమణల రిజిస్టరు
(ఇందులో 22 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 5 : ఆసామి వారి డిమాండ్ మరియు నిల్వ లెక్క
(ఇందులో 25 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 6 : రోజువారి వసూలు రిజిస్టర్ (చిట్టా)
(ఇందులో 9 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 7 : యిర్సాలు నామా (ట్రెజరీలో చెల్లించిన వివరాలు)
(ఇందులో 6 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 8 : జలాధారములు తెల్పు రిజిస్టర్
(ఇందులో 25 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 8-ఎ : పారుదల గోష్వారా
(ఇందులో 25 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 9 : భూమిశిస్తు చెల్లింపు రశీదు
(ఇందులో 7 కాలమ్ కలవు)
- గ్రామ లెక్క సంఖ్య - 10 : జననములు నమోదు రిజిస్టర్
- గ్రామ లెక్క సంఖ్య - 11 : మరణముల నమోదు రిజిస్టర్
- జీ.ఓ సంఖ్య 199 పంచాయితీరాజ్ తేది : 18-05-2007 ప్రకారం గ్రామ లెక్కలు 10 మరియు 11 గ్రామ పంచాయితీ కార్యదర్శులు నిర్వహించుటక ఆదేశములు కలువు.

# గ్రామ రెవెన్యూ అధికారులు గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు

## వీఆర్వోలు పహాణీలు / అడంగల్ వ్రాసేటపుడు పాటించాల్సిన నిధులు

## పహాణీ ప్రస్తుత పరిస్థితి

1. ప్రస్తుత పహాణీలు వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించుట లేదు. అందుకు కారణములు అనేకం. గత పది, పది హేను సంIIరాల నుండి అనేక కొనుగోళ్లు అమ్మకాలు జరిగినాయి. ప్రభుత్వం సామాజిక అవసరాలు మరియు ప్రజా అవసరాల నిమిత్తమై భూ సేకరణ జరపటం, భూ పంపిణీ మొదలైన కారణాలతో వాస్తవ భూమి వివరములు ప్రస్తు పహాణీలో ప్రతిబించడం లేదు.

2. కాలం నె. 6 మరియు 8 సరిగా వ్రాయక పోవడం.

3. కాలం నెం. 11లో ఖాత నెం. వ్రాయడంతో ఒకే నెంబరు ఇద్దరికీ ఇవ్వడం మరియు ఒకే పట్టాదారుకు రెండు, మూనడు ఖాత నెంబర్లు ఇవ్వడం.

4. కాలం నెం. 12, 13, 15 పూర్తిగా వ్రాయకపోవడం.

5. అనుభవదారు పేరు సరిగా వ్రాయక పోవడం.

## సూచనలు

పహాణీ 1 నుంచి 15 గదులు సర్వే, సెటిల్‌మెంట్ , యాజమాన్య హక్కులను సంబంధించినవి. 16 నుంచి 31 వరకు వ్యవసాయ గణాంక వివరములు.

1. కాలం నెం. 2 సర్వే నెంబరు మరియు సబ్ డివిజన్ నెంబరును సేత్వార్ లేదా సప్లమెంటరీ సేత్వార్‌లో సరిచూసుకొని వ్రాయాలి.

2. కాలం నెం. 3 భూమి యొక్క సరియైన విస్తీర్ణమును సేత్వార్‌లో సరిచూసుకొని వ్రాయాలి. ఒకవేల విస్తీర్ణము తేడ యున్న యెడల సేత్వార్ లేదా సప్లమెంటరీ సేత్వార్‌ను అనుసరించి అనుసరించి సరిచేయాలి. సేత్వార్ లభించనిచో కాస్రా లేదా చేస్సాల్ పహాణీ చూడండి.

3. కాలం నెం. 4, 5లో సాగుకు ఉపయోగపడని భూమి మరియు సాగుకు పనికి వచ్చు భూమి వివరాలను పాత రికార్డులలో ఉన్నట్లు యధాతథంగా వ్రాయకుండా, ప్రస్తుత వాస్తవ పరిస్థితలను క్షేత్ర పరిశీలనగావించి నమోదు చేయవలెను. ఎందుకనగా ప్రస్తుతం మన రికార్డులలోయున్న వివరములు గత 50, 60 సంIIల క్రితంవి. గత అర్థ శతాబ్దం నుంచి ఆధునిక వ్యవసాయ పద్ధతులన అనుసరించి చాలా వరకు సాగుకు ఉపయోగపడని భూమిని వ్యవసాయయోగ్యంగా మార్చడం జరిగింది. కాబట్టి వాస్తవాన్ని పరిశీలించి నమోదు చేయవలెను.

4. కాలం నెం. 6లో భూమి యొక్క స్వభావాన్ని పూర్తి వివరాలతో నమోదు చేయవలెయును. అనగా పట్టా వివరాలను ఈ క్రింది విధంగా పూర్తించాలి.

- వాస్తవ రైతుల పట్టా భూములను “రైతత్వారీ పట్టా” లేదా పట్టా అని వ్రాయాలి.
- అసైన్మెంట్ పట్టా ఇవ్వబడిన భూములను “లావుని పట్టా” అని వ్రాయాలి.

- అసైన్మెంట్ చేయబడని ప్రభుత్వ భూములను "ప్రభుత్వ భూమి" అన్ని వ్రాయాలి.
- ఓ.ఆర్.సి. ఇవ్వబడిన ఇనాం భూములకు "ఇనాం పట్టా" అని వ్రాయాలి.
- పట్టా సర్టిఫికెట్ ఇవ్వబడిన సీలింగ్ భూములకు, "సీలింగ్ పట్టా" అని వ్రాయాలి.
- హక్కులు ఇవ్వబడి అటవీ భూములకు "ఫారెస్ట్ పట్టా" అని వ్రాయాలి.
- దేవాదాయ భూములకు, "దేవాదాయ భూమి" అని వ్రాయాలి.
- వక్ఫ్ భూములకు "వక్ఫ్ భూమి" అని వ్రాయాలి.
- ఓ.ఆర్.సి. ఇవ్వబడిన పన్మక్తా, దస్తుగర్దా, బేతా ఇనాం, మాఫీ ఇనాం, సర్వీస్ ఇనాం మొదలైన భూములకు "ఇనాం భూమి" అని వ్రాయాలి.
- సామాజిక అవసరాల కోసం ప్రభుత్వ అవసరాల కోసం భూ సేకరణ జరిపిన భూమికి "ప్రభుత్వ భూమి" అని వ్రాయాలి.
- స్వాంతంత్ర్య సమరయోధులకు/మాజీ సైనికోద్యోగులకు ఇచ్చిన భూమిని "స్వాతంత్ర సమరయోధులకు/మాజీ సైనికోద్యోగుల పట్టా" అని వ్రాయాలి.

5. కాలం నెం. 8లో భూమి వివరములు మెట్ట/ఖుష్కి నీటి పారుదల మెట్ట లేదా ఒక పంటా మాగాణి/తరి, రెండు పంటల మాగాణి వివరముగా వ్రాయాలి. జిల్లాలో నూతనంగా వచ్చిన ప్రాజెక్టుల ఆయకట్టు క్రిందకు వచ్చే భూములను లోకలైజేషన్ ఆయకట్ట రిజిస్టర్ నుంచి తీసుకుని ఆరుతడి ఆయకట్టా, ఒక పంట ఆయకట్టా మొదలైన వివరములను స్పష్టముగా వ్రాయాలి. ఎందకనగా ఈ వివరం వ్యవసాయ గణాంకాలకే కాకుండా పట్టేదారు లాండ్ సీలింగ్ పరిమితికి సంబంధించిన ముఖ్య ఆధారం కనుక జాగ్రత్త వహించవలయును.

6. కాలం నెం. 9లో జలాధారము వ్రాయవలెను. జలధారమనగా ఆ సర్వే నంబరు సాగుకు అవసరమైన నీరు దేని ద్వారా లభిస్తుందో ఆ వనరు పేరు వ్రాయాలి. సొంత బావి అయితే బావి అని బోరు అయితే బోరు అని కుంట, చెరువు లేదా ఇరిగేషన్ ప్రాజెక్టు/కాలువ మొ॥న వివరాలను వ్రాయాలి. బావి ఉన్నచో పాతదా లేదా నూతనంగా త్రవ్వబడినదా అనేది వ్రాయాలి. అలాగే బోరు కూడా వ్రాయాలి. వాట్టా చట్టమునకు సంబంధించి ఈ వివరము ముఖ్యమైనది.

7. కాలం నెం. 10లో పైన చెప్పబడిన జలాధారము క్రింద ఎంత విస్తీర్ణమె సాగు చేయటానికి వీలుపడును ఈ విస్తీర్ణం నమోదు చేయవలెను. ఉదాహణకు ఆ సర్వే నంబరు మరియు సబ్ డివిజన్లో పట్టేదారుకు మొత్తం 10 ఎకరములు భూమి ఉన్నచో అందులో 2 ఎకరములు కాలం ఎంచుకోని, సొంత బోరు ద్వారా అవుతున్న యెడల కాలం నెం. 10లో రెండు ఎకరములు మాత్రమే వ్రాయవలెను. ఈ విధంగా నీటి వనరుల ద్వారా సాగు కాదగిన విస్తీర్ణము మాత్రమే వ్రాయవలెను.

8. కాలం నెం. 11లో ఖాతా నెం. 1బి లేదా గ్రామ లెక్క నె. 4ను చూసి వ్రాయాలి. ఒక పట్టేదారునికి ఒకే ఖాతా నంబరు ఇవ్వాలి. ఇకే పట్టేదారుకి రెండు లేదా మూడు ఖాతా నంబర్లు ఇవ్వరాదు. అలాగే ఒకే ఖాతా నంబరు, ఇద్దరు లేదా ముగ్గురు పట్టేదారులకు ఇవ్వకూడదు.

9. కాలం నెం. 12లో పట్టేదారు ఖాతాదారు పేరు వ్రాయాలి. ఈ పేరు 1 ఆ లేదా 1ఇ రిజిష్టరుననుసరించి వ్రాయాలి. పూర్తి పేరు, ఇంటి పేరుతో సహా వ్రాయాలి. తండ్రి పేరు కూడా వ్రాయాలి. స్త్రీ అయితే భర్త పేరు వ్రాయాలి.

- పట్టేదారు కాలంలో చనిపోయిన వ్యక్తి పేరు ఉన్నచో వివరములు తహశీల్దారు దృష్టికి తీసుకు వెళ్ళాలి. తహశీల్దారు విచారణ జరిపి పట్టాదారు పేరు మార్చుమని ఆర్డర్ వేసినచో ఆ విధంగా మార్చాలి. లేనిచో పట్టాదారు పేరు వ్రాసి అతను మరణించినాడు అని వ్రాయండి.

- వక్ఫ్ మరియు దేవాదాయ భూములకు ఆయా దేవాలయాల లేదా వక్ఫ్ సంస్థల పేర్లు మాత్రమే వ్రాయాలి. సాగు చేయుచున్న వ్యక్తుల పేర్లు పట్టేదార్ల కాలంలో వ్రాయకూడదు.

- గ్రామ కంతము/ఆబాది కాలం నెం. 12లో పట్టాదాయ పేరు తహశీల్దారు ఆర్డర్‌పై తొలగించడం. ఆబాది భూమిలో పట్టాదారు పేరు వ్రాయకండి.

10. కాలం నెం. 13లో వాస్తవంగా భూమిపై సాగు చేస్తున్న వారి పేరు వ్రాయాలి.

    - సాగులో లేని భూమిని పడావా అని వ్రాయాలి.

    - పట్టే దారుకు వాస్తవంగా సాగు చేయకపోయినట్లయితే అనుభవదారుని కాలంలో అతని పేరు వ్రాయకూడదు. ఎవరు సాగు చేస్తూ ఉంటే వారి పేరు వ్రాయాలి. ఇది జాగ్రత్తగా పరిశీలించి వివాదములకు తావులేకుండా వ్రాయండి. గిద్దావరు/తహశీల్దారు వీటిని పరిశీలించారు.

    - కౌలు/లీజ్ వ్రాతపూర్వకంగా అగ్రిమెంట్ ఉంటే కౌలుదారుని పేరు వ్రాయాలి. కొనుగోలు అయి కొననుగోలు దారు సాగు చుస్తున్నట్టయితే అతని పేరు వ్రాయాలి.

    - ఇద్దరు లేదా ముగ్గురు జాయింట్‌గా సాగు చేస్తున్నట్లయితే వారి అందరి పేర్లు వ్రాయాలి. కో-ఆపరేటివ్ సోసైటీ అయితే కో-ఆపరేటివ్ సొసైటీ పేరు వ్రాయండి. పడావు ఉన్న భూమిలో అనుభవదారు పేరు వ్రాయకూడదు.

11. కాలం నెం. 14లో అనుభవదారు ఆధీనంలో ఉన్న విస్తీర్ణం వ్రాయాలి. ఒక వేళ అనుభవదారులు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉన్నట్లయితే వారి వారి ఆధీనంలో ఉన్న విస్తీర్ణం విడివిడిగా వారి పేర్లకు ఎదురుగా వ్రాయాలి.

12. కాలం నెం. 15లో కాలం నెం. 13లో గల అనుభవదారుడు ఆ భూమిని ఏ విధంగా అనుభవిస్తున్నాడో అనుభవం యొక్క విధము వ్రాయాలి. అంతే గాని సొంతం అని వ్రాయకూడదు.

    - ఒక వేళ పట్టేదారుడే స్వయంగా అనుభవిస్తు ఉండిన యెడల పట్టేదారుడు అని వ్రాయాలి. సొంత అని వ్రాయకూడదు.

    - పట్టేదారు వారసులు అనుభవదారుగా కాలం నెం. 13లో ఉన్నట్లయితే వారసులు అని వ్రాయాలి. కౌలుదారు ఉన్నట్లయితే కౌలులుని వ్రాయాలి.

    - రిజిష్టరు తాకట్టు అయితే తాకట్టు అన్ని వ్రాయాలి.

    - లీజు అయినట్లయితే లీజ్ అని వ్రాయాలి. ఆక్రమణదారుడైతే ఆక్రమణదారుడు అన్ని వ్రాయాలి. ఈ విధంగా అనుభవదారు ఏ విధంగా అనుభవిస్తున్నాడో ఆ అనుభవ స్వభావం రాయాలి.

13. వ్యవసాయేతర భూమి విషయంలో పహాణీలోని కాలం నెం. 2, 3, 6 నింపండి. 12వ కాలంలో వ్యవసాయేతర భూమిగా వ్రాసి 13వ కాలంలో ఫ్యాక్టరీ/సంస్థ పేరు వ్రాయండి. మిగతా గదులు అనగా 4, 5, 7, 8, 9, 10, 11, 14 వ్రాయవలసిన అవసరం లేదు. 15వ కాలంలో అనుభవ స్వభావ వ్రాయండి ఉదా॥ కొనుగోలు లేదా యజమాని, లీజు మొదలగునవి.

14. కాలం నెం. 16 నండి 31 వరకు అన్ని కాలంలు క్షేత్ర పరిశీలన గావించి వ్రాయాలి. కాలం నెం. 28లో క్రాప్ కట్టింగ్ ప్రయోగములను జాగ్రత్తగా పరిశీలించి వ్రాయవలెను. కాలం నంబరు 31లో పండ్ల తోటలు, బావులు, సూతులు మొదలగు వివరములను వ్రాయాలి.

# చేయకూడని పనులు

- కొత్తగా ఫారం 'x'లు ఎట్టి పరిస్థితులలో తీసుకోరాదు. పాతవి అమలు చేయనివి ఏమైనా పెండింగ్‌లో ఉంటే ఒక రిజిస్టర్‌లో వ్రాసి రాజస్వ మండలాధికారి గారికి చూయించి వారి ఆమోదంతో, కలెక్టరు గారికి సమాచారం ఇచ్చి మాత్రమే విచారణ జరపండి.
- కోర్టు వివాదములలో ఉన్న భూమిపై ఎవరికి యాజమాన్యపు హక్కులు కలిగించేలా పహాణీలో పేర్లు నమోదు చేయకండి.
- ప్రభుత్వ ఆక్రమిత భూములలో ఎవరి పేరు నమోదు చేయకండి.
- ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యూలేషన్ అమలులో వున్న షెడ్యూల్డ్ ప్రాంతాలు లేదా ఏజన్సీ ప్రాంతాల నాన్ ట్రైబల్స్ పేరు కొత్తగా పహాణిలోని అనుభవ కాలంలో / పట్టా కాలంలో గాని వ్రాయకండి.
- వహాణి 13వ గదిలో సరిపై ఆధారములు లేకుండా అనుభవదారు పేరు వ్రాయకండి.

# మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ చేయాల్సిన విధులు

1. సబ్ రిజిస్ట్రారు నుండి సమాచారం ఫారం 7లో గదుల వారీగా రిజిస్ట్రరులో నమోదు చేయాలి.
2. క్షేత్ర పరిశీలన చేసి గ్రామ కంఠం భూమిలో పట్టాదారుల పేర్లు తొలగించాలని తహశీల్దారుకు ఫైలు పంపించాలి.
3. పడావు భూమిలో అనుభవదారు పేరు లేకుండా చూసుకోవాలి.
4. పట్టదారు కాలంలో చనిపోయిన పట్టాదాయ పేర విరాసత్ ప్రపోజల్స్ పంపాలి.
5. దేవాదాయ / వక్ఫ్ భూముల వివరముల కాల 6లో వచ్చేలాగా చూసుకోవాలి.
6. ఫారం 8 నోటీసులు / విచారణలు తొందరగా పూర్తి చేసి తహశీల్దారుకు ఫైలు పంపాలి.

# మండల సర్వేయర్ల బాధ్యతలు

సప్లిమెంటరీ సేత్వారుల పహీణీలో అమలు జరిగేలా చూసుకోండి. గతంలో ఇచ్చిన సప్లిమెంటరీ సేత్వారులు చాలా వరకు అమలుకు నోచుకోలేదు.

# ఉప తహశీల్దారు బాధ్యతలు

1. ఫారం 8 నోటీసులు ఫైలులు సత్వరమే ప్రాపెస్ చేయండి.

2. అన్ని రికార్డుల జాగ్రత్తగా భద్రపరచవలెయును.

3. ఈ సమాచారమంతా పి.ఆర్.లో వ్రాయాలి.

# తహశీల్దారు బాధ్యతులు

ఇప్పటికే ప్రతి మండలమునుకు గత 10 సం॥రముల క్రమ విక్రయాల సబ్‌రిజిస్ట్రార్ సమాచరం, భూసేకరణ అధికారుల నుంచి భూసేకరణ వివరములు, దేవాదాయ, వక్ఫ్‌భూములు వివరములు ప్రింట్ చేసి పంపించటం జరిగింది. అలాగే భూమి అసైన్‌మెంట్ వివరములు, భూమి ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయింపు వివరములు మీ వద్ద గలవు. ఈ సమాచారమంతా పహణీలో ఆప్‌డేషన్ అయ్యేలా చూడాల్సిన బాధ్యత తహశీల్దారులదే. ఏలాంటి ఉపేక్ష పనికిరాదు.

ఈ మొత్తం పర్యవేక్షణ చేయాలి. సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకొని ఆర్డర్స్ వేయాలి. క్రింది స్థాయి సిబ్బంది తప్పులు చేయకుండా జాగ్రత్త వహించాలి.

అందరు టీమ్ వర్క్ చేసి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆశిస్తున్నాం.

### గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్ చేయాల్సిన విధులు

1. కాలములు – సీజనులు

2. భూముల వర్గీకరణ

## 1. కాలముల – సీజనులు :

1) ఫసలీ సం॥రము : జూలై 1వ తేదీతో ప్రారంభమైన 12 నెలలకు 'ఫసలీ' అంటారు.
(అనగా జూలై 1వ తేదీ నుండి మరుసటి సం॥రం జూన్ 30వ తేదీ వరకు)

2) ఫసలీ సం॥రనకు – క్యాలెండరు : ఫసలీ సంవత్సరమునకు క్యాంలెండరు సం॥రమునకు మధ్య వ్యత్యాసము అనగా ఫసలీ సం॥రము అనగా సం॥రమునకు 590 సం॥రములు కలిపిన యెడల క్యాలెండరు సం॥రము వచ్చును. ఉదాహరణకు ప్రస్తుత 1418వ ఫసలీకి 590 సం॥రములు కలిపినచో ప్రస్తుత సం॥రము అనగా 2008 వచ్చును.

| | | |
|---|---|---|
| 3) ఆర్థిక సంIIరము | : | ఏప్రిల్ 1వ తేదీ నుండి మరుసటి సంIIరం మార్చి 31వ తేదీ వరకు గల కాలము. |
| 4) ఖరీఫ్ సీజను (సార్వా) | : | జూన్ 1వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వరకు. |
| 5) రబీ ఐజను (దాళ్వా) | : | అక్టోబరు 1 నుండి - మార్చి 31 వరకు ,మే నెలలో విత్తినచో జూన్ మాసాంతములోగా కోయబడినచో రబీ పంటగా నమోదు చేయాలి. జూన్ మాసాంతమునకు కోయబడనిచో రాబోయే ఫసలీ ఖరీఫ్ పంటగా నమోదు చేయాలి. |
| 6) కిస్తీ సీజనులు | : | అ) ఖరీఫ్ పంటకు : - డిసెంబరు 1వ తేదీ నుండి జనవరి 31వ తేదీ వరకు (రెండు మాసములు) |
| | : | ఆ) ఏప్రిల్ 1 నుండి మే 31వ తేదీ వరకు (రెండు మాసములు) |
| 7) ఖరీఫ్ పంటల నమోదు | : | జూలై 1వ తేదీ నుండి ప్రారంభించాలి. (అడుగులు /పహణీలో నమోదు చేయాలి. ఆక్రమణల సర్వే రాళ్ల తణిఖి నమోదు. |
| 8) రభీ పంట నమోద | : | అక్టోబరు 1వ తేదీ నుండి ప్రాంభించాలి. (అడంగలు / పహాణీలో నమోదు) ఆక్రమణల నమోదు చెట్ల వివరాలు / ప్రభుత్వ భూముల వినియోగం 1వ నెంబరు లెక్కలో నమోదు పోరంబోకులలో / గయాళం చేయాలి. |

## భూములలో చెట్ల తణిఖీ

| | | |
|---|---|---|
| 9) డిమాండ్ లెక్కలు 4ఎ, 4బి, 4సి | : | 1) ఖరీఫ్ పంటలకు - నవంబరు నెలాఖరునకు సిద్ధపరచాలి. |
| | : | 2) రబీ పంటకు : ఏప్రిల్ నెలాఖరునకు సిద్ధపరచాలి. |
| 10) అజమాయిషీ చేయవలసిన | : | ప్రతి నెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు సమయము |

## 2. భూముల వర్గీకరణ :

| | | |
|---|---|---|
| 1) మాగాణీ భూమి సంజ, తరి | : | ప్రభుత్వ నీటి వనరుల నండి నీటి సౌకర్యం పొందే రైత్వారీ సాగు భూమి పల్లం, (wet) |
| 2) మెట్ట భూమి పుంజ, ఖుష్కి | : | ప్రభుత్వ నీటి సౌకర్యం లేనట్టి రైత్యాయరీ సాగుభూమి మెరక : (Dry) |
| 3) పోరంబోకు (Poramboke) | : | ప్రభుత్వము భూము ప్రజోపయోగముకై కేటాయించబడిన భూమి (రోడ్లు, చెరువులు, స్మశానం, కాలువలు, బండిబాట, మురుగు కాలువలు వగైరా). |
| 4) మిగులు భూమి (Surplus Land) | : | భూగరిష్ట పరిమితి చట్ట ప్రకారం గరిష్ట పరిమికి మించి యున్న భూకామందు నుండి ప్రభుత్వము స్వాధీనపరచుకొన్న భూమి. |
| 5) ఇస్తిఫా భూమి (Relinquished Landet) | : | పట్టాదారు తనకు గల భూమిని స్వచ్ఛందముగా ప్రభుత్వ పరం చేసినట్టి భూమి. |

6) తిరిగి ప్రభుత్వపరం (Resumed Land)

: పట్టాపై యిచ్చిన విషయంలో లబ్ధిదారు పట్టా షరతులను చేసుకున్న సదరు భూమి ఉల్లంఘించినచో తిరిగి ప్రభుత్వపరం చేసుకున్న భూమి.

7) సేకరణ భూమి (Acquired Land) : ప్రజా ప్రయోజనార్థం రైత్వారీ (జిరాయితీ) భూమిని ప్రభుత్వము భూసేకరణ చట్టం ప్రకారం సేకరించిన భూమి.

8) కేటాయించిన ప్రభుత్వ భూమి (Assignment of Government Land for cultivation I House site) :

: సాగు నిమిత్తం డిఫారం పట్టాపై గానీ, నివేశ గృహ నిర్మాణం నిమిత్తం పట్టాపై షరతులను లోబడి అనుభవించుటకు యిచ్చే ప్రభుత్వ భూమి.

9) భూమి మార్పు

(Transfer of Land) : ప్రభుత్వ ఆధీనములోగల భూమిని ప్రజోపయోగం నిమిత్తం పరియొక ప్రభుత్వ శాఖకు (రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ శాఖలు) బదిలీ చేయబడిన భూమి.

10) భూమి బదలాయింపు

(Alienation of Land) : ప్రభుత్వ అధీనంలోగల భూమిని స్థానిక సంస్థలకు, ఫ్యాక్టరీలకు, కంపెనీలకు, రిజిష్టర్డు సొసైటీలకు అన్యాక్రాంత నిబంధనలకు లోబడి అనుభవించుటకు బదలాయింపు చేయబడిన భూమి.

11) కౌలు భూమి (Lease Land): షరతులకు లోబడి సాగుకు / నివశించుటకు నిర్ణీత కాలమునకు కేటాయించు భూమి.

12) ఆక్రమణ భూమి

(Encroached of Land) : ఆక్రమించబడిన ప్రభుత్వ భూమి.

# రెవెన్యూ పదాలు - అర్థాలు

| | | |
|---|---|---|
| 1. ఫసలి | = | జూలై 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు ఉన్న కాలం లేదా రెవెన్యూ సంవత్సరం |
| 2. ఆర్.ఎస్.ఆర్. | = | రీసెటిల్‌మెంట్ లేదా శాశ్వత ఎ-రిజిష్టరు |
| 3. డైగ్లాటు | = | ఇంగ్లీషు, తెలుగు భాషలో అచ్చు వేసిన శాశ్వత ఎ-రిజిష్టరు |
| 4. ఫెయిల్ అడంగల్ | = | ఎస్టేట్ గ్రామములకు చేతితో రాసిన శాశ్వత ఎ-రిజస్టరు |
| 5. అడంగల్ / పహాణి | = | గ్రామ లెక్క నెం. 3 |
| 6. ఫసిలీ జాస్తి | = | రిజిస్టరు వల్లం భూమిలో ఆరునెలలకు మించి నీరు తీసుకుని పండించే చెరకు, అరటి పసుపు / తమల పాకులు పంటకు విధించే అధిక ఛార్జి. |
| 7. తీర్వాయిజాస్తి | = | మెర్క భూములలో సర్కారు జలాధారం నుండి నీటిని పెటుకున్నందుకు విధించే నీటి ఛార్జీ |

| | | |
|---|---|---|
| 8. శివాయ జమ సాగు | = | పట్టా పొందని ఆక్రమణ భూమి సాగు చేయుట. |
| 9. బంజరు | = | బీడు భూమి |
| 10. రెమిషన్ | = | అతివృష్టి, అనావృష్టి వల్ల పంట నష్టానికి గురైతే ప్రభుత్వం ఇచ్చే పన్ను మినహాయింపు. |
| 11. హాలుసాలు | = | కరెంటు ఫసలీ |
| 12. సాలుగుజస్తా | = | గడచిన ఫసలీ |
| 13. ఖరీఫ్ లేదా పునాస | = | జూలై – సెప్టెంబర్‌ల మధ్య విప్తే పంటలు |
| 14. రబీ | = | అక్టోబర్ – డిసెంబర్ మధ్య విత్తే పంటలు |
| 15. సార్వా | = | మొదటి దఫా పండించే వరి |
| 16. దాళ్వాలేదా తాబీ | = | రెండో దఫా పండించే వరి |
| 17. జమాంబందీ | = | గ్రామ లెక్కల తనిఖీ లేదా ఆడిట్ |
| 18. గయాళు | = | పట్టా ఇవ్వదగిన భూమి |
| 19. పోరంబోకు | = | ప్రజోపయోగం నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేకించి భూమి |
| 20. బి.మెమో | = | సర్కారు భూముల ఆక్రమణ దార్లు నుంచి శిస్తు, పెనాల్టీ వసూలు నిమిత్తం జారీ చేసే నమూనా |
| 21. కిస్తీ | = | భూమి శిస్తు చెల్లింపునకు ప్రభుత్వం నిర్ణయించే వాయిదాలు (జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలు) |
| 22. సెస్సులు | = | భూమి శిస్తుపై అదనంగా వసూలు చేసే ప్రత్యేక రుసుం (విద్యా సెస్సు, పంచాయితీ సెస్సు ప్రస్తుతం నీటి తీరువాపై సెస్సులు విధించడం లేదు. మెట్ట భూమి శిస్తు పై విద్యా సెస్సు విధించడం లేదు) |
| 23. పోతీ లెక్క | = | పట్టా దారులు ఎవరైనా చనిపోయిన యెడల హక్కుదారునిగా వారసుని పేరు గ్రామ లెక్కలలో చేర్పునకు గ్రామ రెవెన్యూ అధికారి పంపే లెక్క |
| 24. పుంజ లేదా ఖుస్కి | = | మెరక భూమి |
| 25. నంజ లేదా తరి | = | పల్లం భూమి |
| 26. అచ్చు కట్టు | = | మెరక భూమిలో గట్లు వేసి నీరు నిల్వ చేసి వరి సాగు చేయుట. |
| 27. శిస్తు కట్టిన గయాళు | = | పట్టా ఇచ్చుటకు ఉద్దేశింపబడి శిస్తు నిర్ణయించి ఖాళీ భూమి |
| 28. శిస్తు కట్టని గయాళు | = | శిస్తు నిర్ణయించని ఖాళీ భూమి |
| 29. ప్రొవిజనల్ డిమాండ్ | = | ఉజ్జాయింపు డిమాండ్ |

| | | |
|---|---|---|
| 30. బకాయి | = | గత ఫసలీం బాకీ |
| 31. బేవార్సు | = | ఒక సొత్తుకు హక్కుదారు ఎవరో తెలియకపోతే ఆ సొత్తు బేవార్సు ఆస్తి |
| 32. మొదటి భోగము | = | మొదటి సాగు పంట |
| 33. రెండు భోగము | = | రెండో సాగు పంట |
| 34. రాళ్ళ డిపో | = | సర్వే రాళ్ళు నిల్వచేసే చోటు |
| 35. పెరటి సాగు | = | గ్రామ కంఠంలో ఇంటికి చేరవలో ఉన్న స్థలంలో చేసే సాగు |
| 36. గుడి కట్టు | = | గ్రామ హద్దులలో ఉండే మొత్తం భూమి |
| 37. కాటకము | = | కరువు |
| 38. బకీరు | = | ప్రాథమిక నివేదిక లేదా ఎఫ్.ఐ.ఆర్. |
| 39. బందోబస్తు | = | కట్టుదిట్టము లేదా జాగ్రత్త చేయుట |
| 40. అజమాయిషీ | = | సరిగా ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయుట |
| 41. అడ్జస్ట్‌మెంట్ | = | సర్దుబాటు |
| 42. ఆధీనము | = | పూర్వం నుంచి |
| 43. ఆధీనము | = | హక్కు లేదా స్వాధీనం |
| 44. ఫాజలు | = | చెల్లించాల్సిన దానికన్నా ఎక్కువ చెల్లించుట |
| 45. గ్రామ నత్తము | = | గ్రామ కంఠం |
| 46. జిరాయితీ | = | రైత్వారీ భూమి |
| 47. ఇర్సాలు | = | వసూలు చేసిన శిస్తు లేదా సొమ్మును ట్రెజరీలో జమ చేయుట |
| 48. నదార్తు | = | ఏమీ లేదు |
| 49. బేరీజు మినహాలు | = | వసూలులో నుంచి మత లేదా ధర్మా సంబంధ కార్యాలకు తహశీల్దార్ ఆర్డర్ పై బట్వాడా చేయగా ఇచ్చే మినహాలు |
| 50. ముదరా | = | రాయితీ |
| 51. దస్తు వసూలు | = | గ్రామ చావడి లేదా కూడలిలో శిస్తు వసూలు చేయుట |
| 52. బాకీ | = | ఫసలీకి చివర ఇవ్వాల్సిన సొమ్ము |
| 53. మామూలు పల్లం | = | ఒక జలాధారం ఏర్పాటుకు ముందే పల్లంగా సాగయ్యే భూమి |
| 54. ఖాయపు పల్లం | = | గ్రామ లెక్కలలో పల్లంగా చేర్చి శిస్తు కట్టే పల్లంగా ఖాయం చేసిన భూములు |
| 55. బాపతు పల్లం | = | పుంజ భూమి నంజగా మార్చిన అట్టి దానిని. |